నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం మార్చి 20, 2025



కదం తొక్కిన ఆశావర్కర్లు..

దద్దరిల్లిన కలెక్టరేట్లు



వరంగల్‌లో..



భూపాలపల్లిలో..

ములుగు కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం | పోలీసులకు ఆశాలకు మధ్య వాగ్వాదం | అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-
ములుగు/సుబేదారి/భూపాలపల్లి/వరంగల్,
మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆశావర్కర్లు కదంతొక్కారు. సీఐటీయూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా డిమాండ్ల సాధన కోసం బుధారం జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేపట్టారు. ఆశావర్కర్ల నినాదాలతో కలెక్టరేట్లు దదరిల్లాయి. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాడామని హెచ్చరించారు.

ములుగు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ఉదయం 7గంటల వరకే ఆశాలు కలెక్టర్ ముట్టడికి కలెక్టరేట్ లోపలికి వాహనాలు వెళ్లకుండా అడ్డుగా కూర్చున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్ఐలు వెంకటేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి, సీఐ శంకర్, డీఎస్పీ రవీందర్ రంగంలోకి దిగి శాంతింప చేసే ప్రయత్నం చేశారు. ఒక దశలో పోలీసులకు ఆశాలకు మధ్య వాగ్వాదం జరిగింది. తాళ్లతో నిర్బంధించడంతో పోలీసు జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసుల చొరవతో కలెక్టర్ టిఎస్ దివాకరను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండీ దావూద్, ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి పాల్గొని మాట్లాడారు. ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు, జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినట్టు చెప్పారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి తమ సమస్యలను చెప్పుకుందామంటే ఆశాలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, సద్దాం హుస్సేన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల, ప్రభావతి, రాధ, కవిత, రజిత, సంధ్య, శ్రావ్య శోభ, పాప, రాజ్యలక్ష్మి, దేవి, సత్యవతి, నాగమణి, సరూప, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నం
రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి
సీఐటీయూ, ఆశావర్కర్స్‌యూనియన్

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలోకి ఈఆర్‌సి బహిరంగ విచారణ జరుగుతున్న సందర్భంగా ఆశా కార్యకర్తలు గేట్లను నెట్టి లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించగా సుబేదారి పోలీసులు అడ్డుకున్నారు. అధికారులను పిలిపించి వినతి పత్రం ఇప్పిస్తామని పోలీసులు నచ్చ జెప్పడంతో



ములుగులో...

జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్య ధర్నా చేస్తున్న ఆశ వర్కర్ల దగ్గరకి వచ్చి వినతి పత్రం తీసుకున్నారు. జిల్లా పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని వేతనాల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు వర్తింపచేయాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21వ తేదీన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు ధర్నాలు చేస్తామని ఫిక్స్ వేతనం కోసం మార్చి 24వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, సిహెచ్ రాజేశ్వరి, శ్రీవాణి, కే కల్పన, గొర్రె పుతిలి, ఈ శోభ ,రమ, సంధ్య, యాకూబీ, శోభ ,పద్మ జ్యోతి, సూర్య, కళ, రజిత, లీల తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బందు సాయిలు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేతం విజయ మెట్టుకొండ లక్ష్మి మాట్లాడారు. 2023 అక్టోబర్ 9న సమ్మె సందర్భంగా హైదరాబాదు, కోటి కమిషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశ వర్కర్లతో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అలాగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, తదిర అంశాలపై ప్రింటెడ్ రిజిస్టర్స్ ఇచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17రోజులు బస్సు జాత కూడా నిర్వహించామన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం సీఐటీయూ నాయకులను, ఆశ కార్యకర్తలను అరెస్టు పోలీసులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భూపాలపల్లి జిల్లాలో నాయకులు ఆకుదార రమేష్, ఎం రాజేందర్, ఐరెడ్డి తిరుమల, కే రాధిక, రాజేశ్వర్ రెడ్డి, రమా, సరిత, యాకూబ్, శారద, లతోపాటు జిల్లాలోని ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాల యం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చినగారి రాణి హాజరై మాట్లాడారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ మాతా శిశు మరణాలు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు ఫిక్స్ వేతనాలను అమలు చేసి, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే ఆందోళన ఉదతం చేస్తామమన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు డా. సత్యశారదకి వినతిపత్రం అందజేశారు. ఆశా యూనియన్ జిల్లా నాయ కులు సుజాత, వజ్ర, సునిత, రత్నకుమారి, మాధవి, పద్మ, మంజుల, రమ, సంధ్య, రమ, రజిత, రేణుక, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ అద్వైత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఆశాలకు ఫిక్స్ వేతనం ప్రకటించే వరకు పోరు తప్పదని తెలిపారు. 2022 నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే, పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలన్నారు. ఆసుపత్రుల్లో రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించకుంటే 24న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర, రమాదేవి, నళిని, స్వరూప, రమ, ఆసియా, విజయ, జయసుధ, నిర్మల, సోమ తదితరులు పాల్గొన్నారు.



హన్మకొండలో...



మహబూబాబాద్‌లో

అంకెల గారడీ బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

2025-26 ఏడాదికి బడ్జెట్ విడుదల

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ వార్షిక బడ్జెట్ 2025-26కి కేబినెట్ ఆమోదం తెలపగా అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. కాగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కావడం విశేషం.ప్రభుత్వం, ప్రతిపక్షాలు, ఎవరికి వారే తమ విభిన్నమైన అభిప్రాయాలు వ్యక్తపరుస్తుడడం గమనార్హం.సాదరంగా ప్రభుత్వవర్గాలు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించామని, అన్ని వర్గాలకు సంతృప్తికరంగా ఉందని చెబుతున్నప్పటికీ ప్రతిపక్షాలు మాత్రం తమదైన శైలిలో బడ్జెట్‌పై అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నాయి.

రాష్ట్ర బడ్జెట్‌తో ప్రజలకు ప్రయోజనం



సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటా యింపులు చేయడం హర్ష ణీయం. ఈ బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబిస్తుందని భావి స్తున్నా. ఒక వైపు అభివద్ధి... మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ... రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉంది. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉంది. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయం. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబుకు అభినందనలు.

మంత్రి కొండా సురేఖ


కాంగ్రెస్ మ్యానిఫెస్టో అమలుకు, ప్రస్తుత ప్రతిపాదనలకు పొంతన లేదు



రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి శాసనసభలో రూ.3,04,855 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టో అమలుకు, ప్రస్తుత ప్రతిపాదనలకు ఎలాంటి పొంతన లేదు. హైదరాబాద్ తరువాత 2వ రాజధానిగా పేర్కొంటున్న వరంగల్, హనుమకొండ నగరాల అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించలేదు. స్టేషన్ ఘనపూర్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం వరంగల్ నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పి బడ్జెట్ కేటాయింపుల్లో అది ప్రతిబింబించలేదు. మహా నగరం అండర్ డ్రైనేజీ సిస్టం కోసం నిధులు, మామునూర్ ఎయిర్పోర్ట్ అభివద్ధి, నిధుల పై స్పష్టత లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విస్మరించిన విధంగానే వరంగల్- హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను రాష్ట్ర ప్రభుత్వం కూడా మాట మాట్లాడకుండా విస్మరించింది. మహిళలకు రు.2500లు ఇస్తామన పథకానికి నిధులు సరిపడా కేటాయించకుండా కేవలం రు.4వేల కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్ను పునః సమీక్షించాలి. ప్రభుత్వం ఈ అంశాలకు సంబంధించిన కేటాయింపులు పెంచాలి. కేంద్రం నుండి రావాల్సిన వాటా కోసం రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా పోరాడాలి. కీలక రంగాలు, సంక్షేమ రంగాలకు కేటాయించిన పద్దులను అవసరానికి అనుగుణంగా పెంచకపోతే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత, ఉద్యమాలు, పోరాటాలు తప్పవు.

సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లాకార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి

గతేడాదికంటే బడ్జెట్‌లో విద్యాశాఖకు కోత



అసెంబ్లీ బడ్జెట్‌లో విద్యాశాఖకు గతేడాదికంటే 0.20తగ్గింపు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతం హామీకి ఆమడదూరంలో కేటాయింపు. ఈ సంవత్సరం రూ.304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది. రూ 23108 కోట్లు (7.57శాతం)గత సంవత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్‌లో విద్యకు కేటాయించింది. రూ. 21292కోట్లు (7.77శాతం)అంకెల్లో రూ.1816కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గింది. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలి కొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నది.విద్యాశాఖ పరిధిలోని పాఠ శాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15 శాతం నిధు లు కేటాయించాలి.

(సిహెచ్ రంగయ్య సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి)


అన్ని వర్గాల ప్రజలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలించినట్లైతే నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్స రానికి గాను మూడు కోట్ల నాలుగు వేల 965 కోట్ల (3,04,965)రూపాయల భారీ బడ్జెట్‌ను ప్రతిపాదించింది. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి,11,405 కోట్లు మాత్రమే కేటాయించారు.

ఎంపీ రవిచంద్ర

సంక్షేమానికి నిధులను పెంచాలి



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు బీసీలను నిరాశపరిచింది. ఈ బడ్జెట్లో బీసీల సంక్షేమానికి కేవలం రూ.11,405 కోట్లు మాత్రమే ప్రతిపాదించడం అన్యాయం.రాష్ట్రంలోని చేతి వత్తిదారులకు కూడా బడ్జెట్లో తగినవిధంగా నిధులు ప్రతిపాదించలేదు. చేనేత, గీత,మత్స్య, రజక, క్షౌర, గొర్రెల పెంపకం దారుల,వడ్రంగి,కమ్మరి, కుమ్మరి మొదలైన వారికి తగిన విధంగా బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలి.

(బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాఘులు)

పదో తరగతి పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పకృడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 49మంది ముఖ్య పర్యవేక్షకులు 49మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతో పాటు ఏఎన్ఎం ,ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్‌తో అందుబాటులో ఉండాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు.

బడ్జెట్ కేటాయింపుల్లో స్పష్టత కరువు..

ఉమ్మడి వరంగల్‌కు మేలు జరిగేనా..?
మామునూరు ఏయిర్‌పోర్ట్ భూ సేకరణకు నిధులు..
ఉమ్మడి వరంగల్‌కు 42వేల ఇండ్లు, రూ.2100 కోట్లు
కేటాయింపుల్లో స్పష్టత కరువు..

నవతెలంగాణ-వరంగల్
ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మామునూరు ఏయిర్‌పోర్ట్‌కు 253 ఎకరాల భూసేకరణ నిమిత్తం నిధులను కేటాయించినట్లు చెబుతున్నా ఎంత నిధులు కేటాయించారనే విషయంలో స్పష్టత లేకపోవడం గమనార్హం. సంక్షేమ పథకాలకు కేటాయింపులు బాగానే వున్నా ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ప్రత్యేకమైన నిధుల విషయంలో బడ్జెట్‌లో స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తొలి దశలో మంజూరవడం, బడ్జెట్‌లో నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తమవుతుంది. దేవాదుల ప్రాజెక్టుకు ఎంత బడ్జెట్‌లో కేటాయించారో తెలియాల్సి వుంది. హైద్రాబాద్‌కు ధీటుగా వరంగల్ నగరాభివృద్ధికి ఇప్పటికే రూ.6,500 కోట్లను గత నెలరోజుల క్రితమే ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నిధులను ఈ బడ్జెట్‌లో కేటాయించారా ? లేదా ? అనే విషయంలోనూ స్పష్టత కొరవడింది.

మామునూరు ఏయిర్‌పోర్ట్‌కు నిధులు కేటాయింపు..

రాష్ట్ర ప్రభుత్వం మామునూరు ఏయిర్‌పోర్ట్‌కు నిధులు కేటాయించినట్లు ప్రసార మాధ్యమాల్లో వచ్చినా, ఎంత నిధులనే విషయంలో స్పష్టత లేకపోవడం గమనార్హం. మామునూరు ఏయిర్ పోర్ట్‌కు జీఎంఆర్ సంస్థ పెట్టిన నిబంధనల విషయంలో వెసులుబాటు వచ్చాక ఏయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) మామునూరు ఏయిర్‌పోర్ట్ అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే. 253 ఎకరాల భూ సేకరణకు నిధులు కేటాయించాల్సి వుంది. ఇప్పటికే ఖిలా వరంగల్ మండలంలోని గాడిపల్లి, నక్కలపెల్లి, గుంటూరుపల్లి గ్రామాల రైతులతో సమావేశాలను అధికారులు నిర్వహించారు. వారికి ప్రత్యామ్నాయంగా భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. ఈ సమస్యను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించాల్సి వుంది.

రూ.6,500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినట్టేనా..?

గ్రేటర్ వరంగల్ నగరాన్ని హైద్రాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవోల రూపంలో సుమారు రూ.6,500 కోట్లను ఇప్పటికే మంజూరు చేసింది. ఇందులో భూగర్భ డ్రైనేజీతోపాటు పలు భారీ ప్రాజెక్టులున్నాయి. వీటన్నింటికీ ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారా ? లేదా ? అనే విషయంలోనూ స్పష్టత కరువైంది.

'దేవాదుల'కు ఎంత..?

ఉమ్మడి వరంగల్ జిల్లా వరప్రసాదాయినిగా పేరొందిన దేవాదుల ప్రాజెక్టుకు బడ్జెట్‌లో ఎంత నిధులు కేటాయించారనే విషయంలో స్పష్టత కొరవడింది. మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దేవన్నపేట పంప్‌హౌజ్‌ను సందర్శించిన సందర్భంలో దేవాదుల ప్రాజెక్టు మూడు దశలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో బడ్జెట్‌లో 'దేవాదుల'కు అధిక నిధులు కేటాయిస్తారని జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి మరో రూ.4,502 కోట్లు అవసరం. దీంతో ఈ బడ్జెట్‌లో ఎంత నిధులు కేటాయిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

ఇందిరమ్మ ఇండ్లకు నిధులు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు 42 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భారీగా నిధులను కేటాయించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు రూ.2100 కోట్లు రానున్నాయి.

6 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్‌కు నిధులు..

రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్‌కు నిధులు కేటాయించడంతో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలి దశలోనే 6 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు కావడం విశేషం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొ లి దశలోనే స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్, భూపాలపల్లి, ములుగు, నర్సంపేట, పరకాలకు మంజూరయ్యాయి. ఒక్కో స్కూల్ 20-25 ఎకరాల్లో 2,500 మంది విద్యార్థులకు విద్యాభ్యాసం చేసేలా మౌళిక వసతులను కల్పించనున్నారు.

బడ్జెట్‌లో విద్యాశాఖకు తగ్గిన కేటాయింపులు

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-సుబేదారి

బడ్జెట్ లో కేటాయింపులు విద్యాశాఖకు గత ఏడాది కంటే 0.25 శాతం మాత్రమే పెరిగిందని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్న 15 శాతం హామీకి ఆమడదూరంలో కేటాయింపులు ఉన్నాయని, పిఆర్సి, డీఏల ఊసే లేదన్నారు. ఈ సంవత్సరం రూ 304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించింది రూ 23108 కోట్లు 7.57 శాతం మాత్రమే గత సంవత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ.21292 కోట్లు 7.77శాతం అంకెల్లో రూ.1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గింది. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నది. గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షలు. వారిలో అత్యధికులు బడుగు బలహీనవర్గాల వారు బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్నారు.

విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి. 2023 జూలై 1 నుంచి అమలు చేయాల్సిన పిఆర్సి గురించి ప్రస్తావన లేదని ఉద్యోగులకు కరువు భత్యం ఇచ్చుటకు నిధులు కేటాయించ లేదు. వాటి ప్రస్తావన లేకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ గురిచేసిందని పెండెం రాజు అన్నారు.

చరిత్రలో డాక్టరేట్ సాధించిన అంధుడు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనిర్సిటీ చరిత్ర విభాగం పరిశోధకుడు వడ్డపల్లి సాయిచరణ్ డాక్టరేట్ సాధించారు. చరిత్ర విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ పర్యవేక్షణలో 'హైదరాబాద్ రాజ్యంలో వైద్య ఆరోగ్య సేవలు' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రకటించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. ఖమ్మం జిల్లా బల్లేపల్లికి చెందిన సాయిచరణ్ చిన్న వయసులోనే సరైన చికిత్స అందక రెండు కళ్ళు చూపు కోల్పోయాడు. అయినా మొక్కవోనిదీక్షతో హైస్కూల్ విద్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఖమ్మంలో, ఎస్‌వి జూనియర్ కళాశాల కోదాడలో ఇంటర్, ఎస్ఆర్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఖమ్మంలో డిగ్రీ, కాకతీయ విశ్వ విద్యాలయంలో ఎంఏహిస్టరీ పూర్తి చేశారు. తన విద్యాభ్యాసంలో తన స్నేహితుడు నాగేశ్వర్‌రావు తన భార్య నాగరాణి స్క్రైబ్‌లుగా వ్యవహరించే వారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజురాబాద్ లో చరిత్రలో జూనియర్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. సాయిచరణ్‌ని చరిత్ర విభాగం బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-నక్కలగుట్ట

పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభతో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ జె.సరోజ అన్నారు. జిడబ్ల్యూఎంసి 31వ డివిజన్ న్యూశాయంపేటలో ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తూ వీడ్కోలు సమావేశం పాఠశాల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సంవత్సరం పాటు కష్టపడి చదివిన చదువుకు ప్రతిఫలం లభించాలంటే తల్లిదండ్రులకు, విద్య నేర్పిన ఉపాధ్యాయులకు,మనవార్డుకు, పాఠశాలకు తగిన గుర్తింపు లభించేలా పరీక్షలు బాగా రాసి మంచి గ్రేడ్ ఫలితాలు సాధించి, మన పాఠశాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మంచి రికార్డు గతంలో ఉండేదని, ఎన్నో మార్లు 10/10 ర్యాంకులు సాధించిన పాఠశాలగా పేరు ఉన్నదని మళ్ళీ ఆ రికార్డులు తిరగరాస్తు మంచి విజయాలు సొంతం చేసుకోవాలన్నారు.

మన పాఠశాల విద్యార్థులు పేద కుటుంబాలకు చెందిన వారిని, బలహీన, అణగారిన వర్గాలకు చెందినవారని మంచి ఫలితాల ద్వారా అనుకున్నది సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మహానంద రెడ్డి, రాజేశ్వరి, రవీంద్ర రాజు, నరసింహారావు, చంద్రమోహన్, అంబా ప్రసాద్, నరేందర్, సరళ, సుమలత, భాగ్యలక్ష్మి సౌందర్య, ఉపేందర్, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగించిన ఎస్ఐ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించినట్లు ఎస్ఐ అకినేపల్లి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేశవపూర్‌కు చెందిన ఈర రాజుకుమార్ అనే వ్యక్తి వివో వై22 ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ టెక్నాలజీ ఉపయోగించి బాధితుడి ఫోన్‌ని ట్రేస్ చేసి అప్పగించామన్నారు. ఎస్ఐ వెంట ఉమెన్ కానిస్టేబుల్ స్వరూప , సీఈఐఆర్ ఆపరేటర్ ఉన్నారు.

నాగార్జున విద్యార్థుల ఔదార్యం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి లోని నాగార్జున పాఠశాల విద్యార్థులు ఇంటి నుండి ప్రతి సోమవారం గుప్పెడు బియ్యం సేకరణ కార్యక్రమంలో భాగంగ పొదుపు చేసిన 50 కిలోల బియ్యాన్ని సేకరించారు. ఇటీవల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రాయరాకుల లక్ష్మణ్ అనారోగ్యతో మృతి చెందగావారి కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాగార్జున పాఠశాల విద్యార్థులను అభినందించారు.

ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే కడియం లక్ష్యం



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజా సంక్షేమమే కడియం శ్రీహరి లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధి ఆయన ఊపిరిగా ముందుకు సాగుతున్న కడియం శ్రీహరినీ విమర్శించే హక్కు ఎవరికీ లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం రూ.800 కోట్లు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియంకే దక్కుతుందన్నారు. తాను అనుకున్నది సాధించలేదని మనోవేదనతో ఉండగా స్వచ్ఛందంగా సీఎం రేవంత్‌రెడ్డి తమ సేవలు తెలంగాణ ప్రభుత్వం కావాలనిఆహ్వానిస్తే, నియోజకవర్గాన్ని అధిక నిధులు ఇస్తానన్న మాటతో పార్టీలోనికి రావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా, నాయకులు జమాల్, మొట్టె యామిని, చిలుక విన్ను, మాజీ జడ్పీటీసీ బొడ్డు వాసుదేవ్, మాజీ సర్పంచ్ కునూరు రాజు, పీఏసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ ఎంపీటీసీ జాలిగాపు వనమాల, తోట నాగరాజు, నాయకులు రాంరెడ్డి, జాలిగపు దుర్గయ్య యామిని, రమేష్, సదానందం, ఎండిఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-నయీంనగర్

వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా సీపీఐ(ఎం) కార్యాలయం సుందరయ్యభవన్‌లో తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, సీపీఐ(ఎం) మాజీ కేంద్ర కమిటీ సభ్యురాలు, మాజీశాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం 3వవర్ధంతి జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డిపూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ తరానికి ఆమె ఒకస్ఫూర్తి అని ఆమె పోరాటం అందరికీ ఆదర్శం అన్నారు. తుపాకీ పట్టి నిజాంను గడగడలాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు. ఆడవాళ్ల అబలలు కాదుసభలలు అని నిరూపించిన యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతంరంగు వస్తుందన్నారు. ఇది ఆనాటి అమరవీరుల త్యాగానికి ద్రోహం చేసినట్టేనని బీజేపీపై మండిపడ్డారు.

వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. దేశంలో బిజెపి మతసామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న కుట్రలను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు, రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని కోరారు. దేశానికి బీజేపీ ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరం దాని ఆర్ఎస్ఎస్ భావజాలం అన్నారు. నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజమని ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. నేటి యువతకు ఆమె జీవితం స్ఫూర్తిదాయ కమన్నారు. తెలంగాణలో మొట్టమొదటగా తుపాకీ పట్టిన మహిళగా మల్లు స్వరాజ్యం కీర్తిగడించారని అన్నారు. మల్లు స్వరాజ్యంను పట్టిస్తే రూ.10వేల బహుమతి ఇస్తానని ఆనాడు నైజాం ప్రకటించడం అంటే ఆమె ఎంత గొప్పగా పోరాడారో అర్థం అవుతుందన్నారు. మహిళ ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్సూచిగా దిగిచారని అన్నారు. తన జీవితాంతం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ పోరాటం జరిగితే అక్కడ మల్లుస్వరాజ్యం ప్రత్యక్షమయ్యే వారిని పూర్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సారావ్యతిరేక ఉద్యమంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. మహిళలకు సంపూర్ణ స్వరాజ్యంరావాలని ఆమె నిరంతరం తపించేవారని ఆ దిశగా అనేక ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. చట్ట సభలకు వన్నెతెచ్చిన మహానేత మల్లు స్వరాజ్యం అన్నారు.

శాసనసభలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే అధికార పార్టీ నాయకులు హడలిపోయే వారన్నారు. మహిళ అయినప్పటికీ పురుషులతో ఏమాత్రం తీసుకొని విధంగా పనిచేశారన్నారు. నేడు దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మహిళల పట్ల చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి మహిళ మల్లు స్వరాజ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు మహా శక్తి ఆమె ఒక ఉద్యమ కిరణం అని అన్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.

రాష్ట్రంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం)పార్టీ పెద్దఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తుందని ఆ పోరాటాలు ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి, రాగుల రమేష్, మందసంపత్, మంద మల్లేశం, రమాదేవి, కదిరి సుదర్శన్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

పంటలకు సాగునీరందించడంలో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నక్కలగుట్ట

వ్యవసాయరంగానికి సాగునీరందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో ఏ వర్గానికి మేలు చేయలేదని, కాంగ్రెస్ వరంగల్ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంటలు ఏప్రిల్, మే చివరి వరకు పండుతాయని కావున అప్పటి వరకు నీళ్ల ఇవ్వాలని నాడు కేసీఆర్ మండుటెండల్లో సైతం సాగునీరు అందించారని, పర్సంటేజీల కోసం కక్కుర్తి, మెయింటెనెన్స్ లేకనే దేవాదుల నీరందడం లేదని, ఎస్సారెస్పీ నీరుకు కూడా మార్చి వరకే షెడ్యూల్ ఉందన్నారు. ఇలా అయితే జిల్లాలో 2 లక్షల ఎకరాల్లో పంటఎండి పోయే ప్రమాదం ఉందని దీనికి మంత్రులు, ప్రజాప్రతినిధులేదే బాధ్యతన్నారు. దేవాదుల మూడో దశ పనులు 95 శాతం బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని మీరు వచ్చి సున్నాలేసి, మోటార్లు ఆన్ చేసుడే ఉండే, కానీ అది సక్కగా చేయలేదు. అయినా ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఏడాది క్రితం ప్రారంభించాల్సిన దేవాదులను ఇప్పటి వరకు ప్రారంభించకుండా రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వంలోనూ ఇలా మంత్రులు ప్రారంభానికి వచ్చి, ప్రారంభించకుండానే వెనుదిరిగిందిలేదు, మళ్లీ ఏ ముఖం పెట్టుకొని మంత్రులు ఓరుగల్లు వస్తారని, నీళ్లున్నా పంటలు ఎందుకు ఎండుతున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మంత్రులు, కాంగ్రెస్ నేతలు అవగాహన లేకుండా చిల్లర మాటలు మాట్లాడుతున్నారు . సమద్ధిగా నీటి నిల్వలుంటే నీరు లేదని అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటుదేవాదుల మెయింటెనెన్స్ కి ప్రతీ ఏటా 7 కోట్లు ఖర్చు అవుతుందని కాంట్రాక్టర్ 20శాతం కమీషన్ ఇవ్వనన్నందుకు బిల్లులు విడుదల చేయలేదని సదరు కాంట్రాక్టర్ వాళ్ల టీమ్ సమ్మె చేస్తేనే నేడు ఈ దుస్థితి కారణమని, దేవాదుల పాపం కచ్చితంగా కాంగ్రెస్‌దే రాష్ట్రంలో ప్రాజెక్టు నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సమ్మక్కసాగర్ బ్యారేజ్ నిండా నీళ్ళున్నా ఎందుకు నీళ్ళవ్వలేదు, పంటలెందుకు ఎండగొట్టారో సిగ్గుంటే ప్రెస్ మీట్ పెట్టి సమాధానం చెప్పాలని,సమ్మక్కసాగర్ బ్యారెజ్ లో 76 మీటర్ల ఎత్తు వరకు నీరు ఉన్నాయని ప్రభుత్వ నీటిపారుదల శాఖ అధికారులే నివేదిక ఇచ్చారు. త్వరలో దేవాదుల పంప్ హౌజ్ పర్యటనను మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలతో కలిసి చేపడతాని,కడియం పార్టీలు మారడంపై బిడ్డ ఎంపీ సీటు మీద దష్టి పెట్టిండు, ఇప్పుడు నీళ్ల గురించి ఆలోచిస్తమంటే ఎలా? ప్రాజెక్టుల్లోని మోటార్లను కనీసం 6 నెలల కొకసారైనా ఆన్ చేయాలి, అలా చేయకుండా ఇంజనీర్ల మాటలను లెక్క చేయకుండా,కనీసం మెయింటెనెన్స్ చేయకుండా ఇప్పుడు ఆన్ చేస్తామంటే ఇలా!ఇక్కడే రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏపాటిదో అర్థంఅవుతుందని, మంత్రులు అబద్ధాలు మాట్లాడా లని అందుకు క్షమాపణ తెలపాలని,ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే కాంగ్రెస్ మంత్రుల చర్యలను ఖండిస్తున్నామని నీళ్ల గురించి కొట్లాడింది కేసీఆర్, బీఆర్ఎస్ మాత్రమే,కాంగ్రెస్ నేతలకు విషయ పరిజ్ఞానం లేదు, చిత్తశుద్ధి అంతకన్నా లేదన్నారు. ఈ సమావేశంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినికాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, సీనియర్ నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, బండి రజినీకుమార్, చాగంటి రమేష్, పోలపెల్లి రామ్మూర్తి, ఖలీల్, శ్రీకాంత్ చారి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసెంబ్లీలో విద్యారంగానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటుఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంవిద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి కావాలనే రేవంత్‌రెడ్డి సర్కారు నిధులు తక్కువ కేటాయిస్తుందన్నారు. రూ.23వేల108కోట్లు రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి సరిపోవన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించింది రూ.8వేల కోట్ల వరకు పెండింగ్ ఉన్నాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 7.57శాతం నిధులు మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలు, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు హాస్టల్స్, గురుకులాలు, యూని వర్సిటీలు అభివృద్ధి చెందాలంటే 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించి పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం సాయికుమార్, ఉపాధ్యక్షులు ఏం పరిమళ, సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, చెన్నూరి సాయికుమార్, అఖిల్ కన్నా రావు మల్లేష్ గణేష్, అజయ్, రాహుల్, సందీప్, రాజ్ కుమార్, రవళి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కుట్టుమిషన్ల పంపిణీ



నవతెలంగాణ-నక్కలగుట్ట

పోచంపల్లి ఫౌండేషన్, ఏపీఎల్ హెల్త్ కేర్ వారి ఆర్థిక సాయం తో సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారి నిర్వహణలో మహిళలకు గతంలో ఉచిత శిక్షణ ఇచ్చిన నేపథ్యం లో బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బుధవారం రోజున ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, శ్రీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై కుట్టుమిషన్లు 378 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతోందని అన్నారు.

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 45 రోజుల పాటు మహిళలకు ఉచిత భోజన వసతితో కూడిన శిక్షణ ఇచ్చి వారికి ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తు న్నామన్నారు. ఈ సర్టిఫికెట్స్‌తో టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. ఇప్పటి వరకు 6 వేల మందికి కుట్టు మిషన్లు అందించామని, రానున్న రోజుల్లో మరో 3వేల కుట్టు మిషన్లు అందిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూబీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు. మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-నయీంనగర్

హాస్టల్‌లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ నయీమ్ నగర్‌లోని బీసీసంక్షేమ హాస్టల్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు ? సౌకర్యాలు ఎలా ఉన్నాయని బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి, హాస్టల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేసి మెనుచార్టును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై ఏయే కళాశాలల్లో చదువుతున్నారు, ఏయే ప్రాంతాలకు చెందినవారు, కళాశాలలకు ఎలా వెళతారని అడిగి తెలుసుకున్నారు. స్టడీఅవర్స్, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం గురించి విద్యార్థులను అడిగారు. నీటి సరఫరా ఎలా ఉంది ? ఫుడ్‌కమిటీ ఉందా? కొత్త మెను ప్రకారం హాస్టల్ లో సదుపాయాలు అందిస్తున్నారా ? పండ్లు అందిస్తున్నారా, ఏవైన సమస్యలు ఉన్నాయా ? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కళాశాలకు వెళ్లి వచ్చిన తరువాత హాస్టల్‌వార్డెన్ అనుమతిలేనిదే బయటకు వెళ్లొద్దన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అన్నిసదుపాయాలు కల్పించాలని వార్డెన్‌ను ఆదేశించారు.

ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-నయీంనగర్

ఇప్పటికైనా చేవెళ్ల డిక్లరేషన్ దళిత అందరికీ అంబేద్కర్ అభయాసాన్ని పథకాన్ని అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ రాంనగర్ కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ దేశ బడ్జెట్లో కానీ, రాష్ట్ర బడ్జెట్లో కానీ దళితులకి వారి పూర్తిస్థాయిలో కుటుంబ ఆర్థిక వ్యవస్థని నిలబెట్టే బడ్జెట్ కేటాయింపులు జరగడం లేదన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందుగా వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేవెళ్ల డిక్లరేషన్ అని, ప్రత్యేకంగా దళితులకి ఇంతకుముందు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం పేరుమార్చి భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరుతో అంబేద్కర్ అభయహస్తం అని, దళితబంధు కంటే రూ.2లక్షలు అదనంగా ఇస్తామని దళితుల ఓట్లను పొందడానికి అనేక వాగ్దానాలు చేసింది. ఇప్పటికీ 15 నెలలు గడుస్తున్నా దళితులకి ఆ పథకానికి అమలుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ముడుసు నారాయణ, కెవిపిఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మంద మల్లేష్ రేణిగుంట్ల చందర్, తదితరులు పాల్గొన్నారు

వరంగల్ ఫోటో జర్నలిస్టులు రాష్ట్రానికే ఆదర్శం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫొటో జర్నలిస్టుల అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవవర్మ చేతుల మీదుగా వరంగల్ జిల్లా ఫొటో జర్నలిస్టులు వీరగోని హరీష్, గొట్టె వెంకన్న, దాసరి శ్రీనివాసులు అవార్డులను అందుకోగా బుధవారం టియుడబ్ల్యూజె(హెచ్-143) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలసముద్రం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఫొటో జర్నలిస్ట్ లకు శాలువాలతో సత్కరించారు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్. ప్రెస్ క్లబ్ కోశాధికారి బోళ్ళ అమర్, ఉపాధ్యక్షులు బొడిగే శ్రీనివాస్, జనగాని ఆంజనేయులు, మాడ నర్సయ్య, రమేష్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల పరిధిలోని బావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని బావుపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎల్.మనోహర్‌నాయక్ అన్నారు. బుధవారం పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మర్రి రవికుమార్ ఆధ్వర్యంలో, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లతో పాటు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు, ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నత్యాలు డాన్స్ లు అందర్ని అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాజేశ్వరయ్య చారి, ఉపాధ్యాయులు శ్రీధర్, ముకుందరెడ్డి, రవికుమార్, పీఈటి సుధాకర్, అనిత, శారదా, సత్య ప్రభా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్న రహదారికి మరమ్మతులు

- 'నవతెలంగాణ'కు స్పందన

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని గుడెప్పహడ్ జంక్షన్ వద్ద 163వ జాతీయ రహదారిపై వేసిన బిటిరోడ్డు ధ్వంసంకావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతుండడంతో గమనించిన 'నవతెలంగాణ' 'అధ్వాన్న రహదారిని పట్టించుకోరేమీ?' అనే శీర్షికతో ఫిబ్రవరి 14న 'నవతెలంగాణ దినపత్రిక'లో సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై కథనం ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన జాతీయ రహదారి పర్యవేక్షణ అధికారులు బుధవారం గుడెప్పహడ్ జంక్షన్ వద్ద ధ్వంసమైన బీటీరోడ్డుకు మరమ్మత్తు చేశారు. ఈ సందర్భంగా 'నవతెలంగాణ' యాజమాన్యానికి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ.5లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి భాస్కరరావు, నారగాని దేవేందర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటే మియా, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, సొసైటీ చైర్మన్ కుమార్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కదారి బాబు, నాయకులు సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇది పూర్తిగా అబద్దాల బడ్జెట్

మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడె నాగజ్యోతి



నవతెలంగాణ- ములుగు

ఇది పూర్తిగా అబద్దాల అసత్యపు బడ్జెట్. పాత పథకాలకే కొత్త పేరు దిద్ది ప్రవేశ పెట్టడం తప్ప, నిజంగా ప్రజలకి కొత్త పథకాలు చేకూర్చాలని ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి. ఈ బడ్జెట్‌లో జిల్లా మంత్రి ఉండి కూడా సరైన నిధులు కేటాయించకపోవడం బాధాకరం. ఈ బడ్జెట్‌తో రాష్ట్ర జిల్లా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. పాత పథకాలకే కొత్త పేర్లు పెట్టుకున్నారు. నిధులు కేటాయించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.



రాజకీయ పార్టీలు సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ కోరారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18 వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1040 దరఖాస్తు లు రాగా 973 విచారణ పూర్తి చేశారని, 67 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7కు 859 రాగా 791 విచారణ జరిగిందని 68 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పునకు 950 ధరఖాస్తులు వచ్చాయని, వాటిలో 916 విచారణ పూర్తి కాగా 34 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1962 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 1846 విచారణ పూర్తి కాగా 116 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఓటరు జాబితా తయారీకి రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్‌స్థాయి ఎజెంట్లను నియమించి జాబితా అందచేయాలని సూచించారు. భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో పీఎంశ్రీ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పాఠశాల మొదటి అంతస్తులో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంటును పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల మొదటి అంతస్తులో కిటికీ డోర్స్, గ్రిల్స్ తలుపులు ఏర్పాటు చేయాలని కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలలో కొనసాగుతున్న పనులలో వేగం పెంచాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాల ప్రిన్స్ పాల్ పూర్ణచందర్ రావు, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యాంసుందర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి సౌకర్యం కల్పించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-చిట్యాల

ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, ప్రథమ చికిత్స కిట్టును అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా చిట్యాల మండలం లక్ష్మీపూర్ తండా గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. కూలిల హాజరు పట్టిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు తగిన కూలీ పడే లా కూలీలు కొలతల పరంగా రూ.300 పని చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో తగు ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయశ్రీ, ఎంపీఓ రామకృష్ణ, ఏపీఓ అలిమ్, ఈసి సుధాకర్, పీఎస్ శ్రీకాంత్, ఎఫ్ఏ రాజు అదికారులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

డీఎంహెచ్ఓ సిహెచ్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు,ప్రోత్సహించిన వారు, క్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి డీఎంహెచ్ఓ సీహెచ్ మధుసూదన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లో పనిచేస్తున్నాయని తెలిపారు. లింగనిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. లింగ నిర్ధారణ చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూపాయలు 50 వేల జరిమానా విధిస్తారని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 9440586982 నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కవిత గైనకాలజిస్టు, డాక్టర్ సురేందర్ పీడియాట్రిషన్, డెమో శ్రీదేవి, సోషల్ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని డీఈఓ రాజేందర్, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం గొల్ల బుద్దారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తును సాధించగలరని సూచించారు. జిల్లా కలెక్టర్ సంతకం చేసిన "అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి" అనే ప్రేరణ కరపత్రాన్ని విద్యార్థులకు అందజేశారు.వారి చదువుకు తోడ్పడేలా పరీక్షాప్యాడ్, పెన్నులు కూడా పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులకు రాసిన.. 'అందరు చదవాలి ... అందరూ ఎదగాలి' అనే ప్రేరణ కరపత్ర సందేశాన్ని సిరి 10వ తరగతి విద్యార్థిని చదివి వినిపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రాజ్ గోపాల్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, తిరుపతి రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, విద్యార్థుల తల్లిదండ్రులు, 9వతరగతి విద్యార్థులు, డిఎన్టిపిఎస్ ప్రధానోపాధ్యాయులు సుహాసిని పాల్గొన్నారు


నీటిని పొదుపుగా వాడుకోవాలి

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎండాకాలం నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ సూచించారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి పుల్లూరు రామయ్యపల్లి పదవ వార్డులోని పలు ఇండ్లలోకి వెళ్లి నీటి వాడకాన్ని పరిశీలించారు. నీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నీటి కులాయికి మోటారు బిగించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవిలో నీటి సమస్య రాకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా సరపడా నీటిని మాత్రమే సరఫరా చేయాలని, ఎప్పటికప్పుడు నీరు లీకేజీలు లేకుండా మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ ఏఈ మానసను ఆదేశించారు.


కార్మిక, ఉద్యోగులకు ఊరటనివ్వని రాష్ట్ర బడ్జెట్



నవతెలంగాణ-భూపాలపల్లి

రూ.3,04,066 కోట్లతో తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గత సంవత్సరంతో పోలిస్తే రూ.13,800కోట్లు పెంచినా ఈ బడ్జెట్‌లో కార్మికులు, ఉద్యోగుల వేతనాలు, సంక్షేమం గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో పలు కార్మిక సంఘాలు, రాజకీయపార్టీలు, ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. బడ్జెట్‌లో కార్మిక శాఖకు రూ.900 కోట్లు నా మమాత్రంగా కేటాయించారని ఆరోపిస్తున్నారు. మహిళా, శిశు సంక్షేమానికి, వైద్యా రోగ్య రంగానికి పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధిక, విద్యాశాఖకు మున్సిపల్ పరిపాలనా శాఖకు నిధులు కేటాయించినప్పటికీ ఆ కేటాయింపుల్లో అం గన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రామ పంచాయితీ, మున్సిపల్, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ తదితర శాఖల నేతనాల పెంపు గురించి, వారి ఉద్యోగాల రెగ్యులరైజేషన్ గురించి ఊసే లేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగ నియామ కాలకు, ఉద్యోగ కల్పనకు ఎటువంటి విధానాన్ని చేపట్టబో తున్నారో ఎక్కడా చెప్పలేదు. ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టైం స్కేల్, డైలీవేజ్ తదితర ఉద్యోగుల రెగ్యు లరైజేషన్ గురించి ఇర ఉద్యోగ, ఉపాధ్యాయ వరాల సమ స్యల గురించి మాట్లాడలేదు. పారిశ్రామిక, అసంఘటి తరంగ కార్మికులు కనీస వేతనాల జీఓలు సవరించాలని, వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కానీ బడ్జెట్లో వారి మాటే మరిచిపోయారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో కార్మికుల సంక్షేమం కోసం పెట్టిన అంశాలు ఈ బడ్జెట్లో లేవు. మొత్తంగా చూసినప్పుడు ఉద్యోగ వర్గాన్ని, జసంఘటిత కార్మికులను, స్కీం పర్కర్లను పారిశ్రామిక కార్మికులను, రాష్ట్ర కార్మిక వ ర్గాన్ని ఈ బడ్జెట్ నిరుత్సాహపరిచింది. 20025-26 రాష్ట్ర బడ్జెట్ పూర్వ రంగంలో రాబోయే రోజుల్లో తమ జీవితా వసరాలను మెరుగుపరుచుకునేందుకు పోరాటాలకు సిద్దంగా ఉండాలని పలు సంఘాలు పిలుపునిస్తున్నాయి.

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.5000 కోట్లు కావాలి



ప్రజా అవసరాలు తీర్చేలా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు సరిపడా కేటాయింపులు చేయలేదు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా సమగ్రాభి వృద్ధికి దాదాపు రూ.5000 కోట్ల నిధులు కేటాయించాల్సి ఉంది. ఇక్కడ కోల్‌బెల్ట్ ఏరియా, ఓపెన్‌కాస్టులు ఉన్నాయి. ముఖ్యంగా కోల్ కారి డార్ ఏర్పాటు ఆవశ్యకత ఉంది. ఆస్పత్రుల మెరుగుదలకు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయింపు లేదు. అలాగే కాళేశ్వరం పుణ్యక్షేత్రంను పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేలా బడ్జెట్‌లో ప్రస్తావన రాలేదు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనితనివ్వలేదు. . రైతులు, రైతు కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా బడ్జెట్ లేదు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధమవుతాం.

-బందు సాయిలు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి, భూపాలపల్లి

ఈ బడ్జెట్ పేదలకు అనుగుణంగా లేదు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ



నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మూడు లక్షల కోట్ల రూపాయలు ప్రతిపాదనలు చేశారని, కానీ ఈ బడ్జెట్ పేద ప్రజలకు అనుగుణంగా లేదు. ములుగు జిల్లా ఆదివాసీ ప్రాంతం బడుగు బలహీన వర్గాల ప్రాంతం. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయింపుల్లో వైఫల్యం చెందింది. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ చట్టం పేద ప్రజలు నోచుకోలేని పరిస్థితి కనపడుతోంది. ములుగు జిల్లాలో రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారు, సాగునీరు సదుపాయం లేక మోడీ కుంట ప్రాజెక్టు పాలం ప్రాజెక్టు నిధులు కేటాయించి దాన్ని అమలుకు తీసుకొనే నిధులు కేటాయించలేదు. గోదావరి నది జిల్లాలు ములుగు జిల్లాకు ఉపయోగపడేలా నిధులు కేటాయింపు కూడా జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలకు నిధులు కేటాయించడంలోనూ పూర్తిస్థాయిలో వైఫల్యం చెందింది. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందింది. హామీలకే పరిమితం కాకుండా అమలు చేసే విధంగా ప్రయత్నం చేస్తే బాగుండేది.

ఆదివాసీ గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి

సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అత్యంత వెనుకబడిన ఆదివాసి గిరిజనుల అభివృద్ధికి తగినంత నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఆదివాసీ గిరిజనుల అభివ ద్ధికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ.17,169 కోట్లు కేటాయించింది. ఇది ఏ మాత్రం ఆదివాసుల అభివృద్ధికి సరిపోదు. ఇందులోనుండి ఇందిరా గిరిజన వికాసం పథకానికి కేటాయించిన రూ.12600 కోట్లు తీసివేస్తే కేవలం రూ.4569 కోట్లు మాత్రమే ఉంటాయి. గిరిజన ప్రాంతాల్లో విద్య వైద్యం జీవనోపాధి అదేలా మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం కోసం ఏమాత్రం సరిపోవు. జనాభా ప్రాతి పదికన 10శాం నిధులు కేటాయింపు చేయాలి. సప్లై చట్టం ప్రకారం ఖర్చు చేయాల్సిన నిధులలో ఎస్టీలకు సంబంధించిన 2023-24 సంవత్సరం రూ.1317 కోట్లు గత ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఈ ప్రభు త్వం వాటిని తూచా తప్పకుండా అమలు చేస్తామని చెప్పడం సంతోషకరం. అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం సబ్ ప్లాన్ చట్టానికి ఎన్ని నిధులు అద నంగా కేటాయిస్తున్నారనే స్పష్టత లేదు.

అసమర్థ పాలనకు నిదర్శనం

బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ బీసీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతబాయ్

నవతెలంగాణ-మహదేవపూర్

ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారు. రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారు. తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు చేపట్టలేదు. అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైంది. అంకెల గారడీతో ఆరు గ్యారెంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ ఈ బడ్జెట్. ప్రజా తిరుగుబాటు తప్పదు.

బడ్జెట్‌లో గిరిజనులకు అన్యాయం

ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సూదుల శంకరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే శేఖర్





నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గిరిజనులకు అన్యాయం జరిగింది. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ.17,169 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఇది ఏ మాత్రం ఆదివాసుల అభివృద్ధికి సరిపోదు.

బడుగుల బతుకులు మార్చే బడ్జెట్

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ బడుగుల బతుకులు మార్చే బడ్జెట్. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా పేద ప్రజల సంక్షేమం కొరకు ఇంత భారీ మొత్తంలో నిధులు ఇవ్వడం మొదటిసారి. ఈ బడ్జెట్‌తో రాష్ట్ర సంక్షేమం అభివృద్ధితో ముందుకు దూసుకెళ్తుంది. అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు కేటా యించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు.

అటవీశాఖకు రూ.4.67 లక్షలు చెల్లింపు : మాజీ ఎంపీపీ మలహాల్‌రావు



నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి నుంచి తాడిచెర్ల మీదుగా కిషన్ రావుపల్లి పారెస్ట్ నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం అటవీశాఖకు చెల్లించాల్సిన రూ.4కోట్ల 67లక్షల,75వేల సొమ్మును ఈనెల 15న ప్రొజీడింగ్ తయారు చేసి,18న డబ్బులు చెల్లించినట్లు ఆర్అండ్‌బీఅధికారులు చెప్పారని మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోషల్ మీడియాలో కొందరు అవస్తావిక వ్యాఖ్యలను ఇదే చెంప పెట్టన్నారు. ఖమ్మం పల్లి నుండి భూపాలపల్లి జిల్లా వరకు గతంలో రోడ్డుకు నిధులు మంజూరు కాగా ఫారెస్ట్ క్లియరెన్స్ కు డబ్బులు లేక ఆగిపోవడంతో ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా భూపాల్ పల్లి వరకు రోడ్డు కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ నిధుల కోసం ప్రత్యేకంగా జీవో 113ను ఈనెల 10న తీసుకొచ్చిన విషయం తెలిసిందేన్నారు. ఒకవైపు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి క్లిష్టపరిస్థితిలో ఉన్న ప్రభుత్వం నుండి జీవో కాపీతోపాటు,పారెస్ట్ కు చెల్లించాల్సిన డబ్బులు పారెస్ట్ ఖాతాలో జమ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లి వరకు వయా తాడిచర్ల మీదుగా రోడ్డు (భూపాలపల్లి జిల్లాకు తాడిచెర్ల నుండి 42 కిలోమీటర్ల దూరాన్ని ఈ రోడ్డు ద్వారా దాదాపు 18 కిలోమీటర్లు లేదా 20 కిలోమీటర్ల లోపే చేరుకోచ్చన్నారు. 2016 పారెస్ట్ క్లియరెన్స్ వచ్చినప్పటికీ ఏడేళ్ళుగా బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం రూ.4.67 లక్షల చెల్లింపు, అటవీశాఖ భూమి కేటాయింపులో పూర్తిగా విఫ లమయ్యారని విమర్శించారు. సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, ఇందారపు చెంద్రయ్య, బొబ్బిలి రాజుగౌడ్, తిర్రి సమ్మయ్య, పుప్పాల రాజు, వేంకటేశ్వర్‌రావు, మెరుగు రాజయ్య, కటకం మధుసూదన్ రావు,ఇందారపు ప్రభాకర్, రావుల అంజయ్య, బూడిద రాజ సమ్మయ్య, దుర్గాప్రసాద్, మురళి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ వస్తోందని ఇది ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించిన సందర్భంగా బుధవారం మండల కేం ద్రంలో బస్టాండ్ ఆవరణ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వెంకటకృష్ణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారన్నారు. కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తోందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించిడం చారిత్రత్మాకం అన్నారు. సంవత్సరంలోనే అత్యుత్తమ పథకాలతో రైతులకు గిట్టుబాటు ధర, రెండు లక్షల పంట రుణమాఫీ, రైతు భరోసా ద్వారా ఎకరానికి సంవత్సరానికి 12000 రూపాయలు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఎన్నో పథకాలతో ప్రజా పాలన దూసుకుపోతుందన్నారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రాలన ఆదర్శం అని అన్నారు. అన్ని వర్గాల, ప్రజలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకుఉలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 5229 మహిళా సంఘాలకు రూ.8,96,62,177

వడ్డీ లేని రుణాలు మంజూరు



సగటున ఒక్కో సంఘానికి రూ.17,154 చొప్పున మాఫీ
ఉగాది కానుకగా మహిళా సంఘాలకు ప్రభుత్వం నిధుల విడుదల
హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో 7120 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, అందులో 5229 సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.8,96,62,17(75శాతం ఎస్‌హెచ్‌జీలకు సగ టున రూ.17,154) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేశారని డీఆర్డీఓ సంపత్ రావు బుధవారం తెలిపారు. ఈ వీఎల్ఆర్ ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు విడుదల చేశారు. రాష్ట్ర పంచాయిరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కృషి వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాకు రూ.92కోట్లు విడుదల చేశారన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి సీతక్కకు డీఆర్డీఓ సంపత్‌రావు , జిల్లాలోని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంఘాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీఎల్ఆర్ రాని ఎస్‌హెచ్‌జీలపై సమీక్షించి రాబోయే సంవత్సరంలో 100శాతం వచ్చేలా కృషి చేసుకోవడం జరుగుతుందని డీఆర్డిఓ తెలిపారు. వీఎల్ఆర్ లబ్ది పొందిన 52 వేల మంది మహిళలు ఉగాది పండుగను అత్యంత ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. లబ్ది పొందిన స్వయం సహాయక సంఘాలకు వచ్చిన వీఎల్ఆర్ ను ఆ సంఘం తీర్మానంతో అంతర్గత అప్పులు ఇచ్చుకోవడానికి, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి, సంఘం ద్వారా ఉమ్మడి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘం పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. సంఘం వారిగా గ్రామ సంఘం వారీగా మండలం వారిగా జిల్లా వారీగా నిధులను పూర్తి వివరాలతో అందించామని అన్నారు. జిల్లాలో ఒక విజిలెన్స్ టీమ్ ఏర్పాటు చేసి నిధుల దుర్వినియోగం జరగకుండా చర్యలు చేపడతామన్నారు. మండల స్థాయిలో అధికారులు గ్రామస్థాయి నుండి సంఘం తీర్మానాలు తెప్పించుకొని మండల, జిల్లా స్థాయి నుండి అధికారులు సంఘాలను వారు వినియోగించుకునే తీరును పరిశీలిస్తామన్నారు.

వీఎల్ఆర్ విడుదల చేయడం సంతోషకరం



జిల్లాలో ఇంత పెద్దమొత్తంలో వీఎల్ఆర్ విడుదల చేయడం సంతోషకరం. ఉగాది పండుగను మహిళలు ఘనంగా నిర్వహించు కోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కకు జిల్లాలోని 71వేల మంది మహిళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. వచ్చిన డబ్బులతో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తాం. ప్రతి మహిళను కోటీశ్వరులు చేయాలన్న సీఎం సంకల్పంలో మేము భాగస్వాములం అవుతాం.

- గట్టమ్మ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు చిడం సంగీత

రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



ములుగు మండలంలో ఉన్న మహిళా సంఘాలకు రెండు కోట్ల 38 లక్షల రూపాయలు వీఎల్ఆర్ నిధులు విడుదల చేశారు. మా సంఘానికి రూ.26,144 విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు ధన్యవాదాలు. మాకు వచ్చిన వీఎల్ఆర్ డబ్బులను ఇంకా పది రెట్లు పెంచుకొని పేదరికం నుంచి బయటపడి మా జీవనోపాధులను మెరుగుపరుచుకునేలా కృషి చేస్తాం.

- ములుగు నవభారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు తుమ్మ గీత

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు



ములుగు మండలం మాగ్రామం ములుగు గ్రామాఖ్య సంఘం. ధనవర్షం, ఉప సంఘం పేరు శివ సాయి. సంఘ సభ్యులం 10 మంది. బ్యాంకు లింకేజీ ద్వారా రూ.20 లక్షల రుణాలు తీసుకున్నాం. ఈనెల రిపేమెంట్ కై 8000 చొప్పున రూ.80000 చెల్లిస్తున్నాం. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది. మా వివోకు గాను రూ.5లక్షల88వేలు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. మా చిన్న సంఘానికి రూ.34,154 వడ్డీ లేని రుణం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిక, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు.

- ములుగు నవభారతి మండల సమాఖ్య కార్యదర్శి గుర్రపు రజిత


అణగారిన వర్గాల హక్కుల గొంతుక స్వరాజ్యం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



అణగారిన వర్గాల హక్కుల గొంతు గా నిలిచిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాడే పోరాట పంతను ఎంచుకున్నారని , వెట్టిచాకిరి రద్దు చేయాలని దున్నేవానికి భూమి కావాలని విప్లవ బాటలో నడిచారని అన్నారు. నైజాం నవాబును గద్దె దించాలన్న నినాదాలతో సాగిన మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లెక్కించబడిందని అన్నారు. భూస్వామ్య కుటుంబం నుండి వారు వచ్చినప్పటికీ అణగారిన వర్గాల లోకి, వ్యవసాయ కార్మికుల్లోకి చొచ్చుకొని పోయి ప్రజలతో మమేకమయ్యే లక్షణం కలిగి ఉన్న స్వరాజ్యం గారు జీవితాంతం పేదల అభ్యున్నతి కొరకే తలపించారన్నారు. మార్క్సి స్టు పా ర్టీ ఉద్యమంలో కీలకమైన బాధ్యత నిర్వహిస్తూ తుంగతుర్తి శాసన సభ్యురాలుగా గెలిచి ప్రజాప్రతినిధి గాను సేవలందించారన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా, మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వాన సాగిన సాయుధ రహితంగా పోరాటం అనేక విజయాలు సాధించిందని అన్నారు .ఫలితంగా దేశవ్యాప్తంగా భూసంస్కరణ చట్టం, కౌలుదారి చట్టాలు రూపొందాయి అని తెలిపారు. పోరాహక్కులు ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించాయని ఈ చారిత్రక పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం పాత్ర అజరామ రం వారి జీవితం నేటి తరానికి ఆదర్శనమన్నారు.

ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి



జఫర్‌గడ్ : ఐద్వా ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాఐద్వాజిల్లా కార్యదర్శి ఎండి.షబానా ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు శోభ, కవిత, కోమల, భారతలక్ష్మి, రజిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

పాపన్న జిల్లా సాధనకు కదం తొక్కుతున్న గౌడన్నలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా, వివిధ వేదికల్లో, వివిధ సందర్భాల్లో నాయకులు ఇచ్చిన హామీ మేరకు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలనే డిమాండ్ తో గౌడ్ అన్నలు వివిధ గ్రామాల్లో కదం తొక్కుతున్నారు. ఈనెల 21న జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద చేపట్టే ఒక్కరోజు నిరాహార దీక్షకు భారీగా తరలి వచ్చేందుకు గ్రామ గ్రామాన విస్తత ప్రచారం చేస్తున్నారుజిల్లా సాధన సమన్వయ కమిటీ నాయకులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, గౌడ సంఘాల సమన్వయకర్త, సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశురాములు, కార్యనిర్వాహక ప్రతినిధి అంబాల రఘునాథ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మెరుగు బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో ముమ్మర జన సమీకరణ జరుగుతున్నది. ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ గత శాసనసభ ఎన్నికల పార్టీ మేనిఫెస్టోలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని అధికారికంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జిల్లాకు పేరు పెడతామని ప్రకటించడంతోపాటు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాలు నెలకులుస్తామని, ఇతర హామీలు ఇచ్చారు.

మద్యం మత్తులో ఉరివేసుకుని మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



మద్యం మత్తులో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని అమ్మాపురంలో బుధవారం చోటు చేసుకుంది.వెస్ఐ నగేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అమ్మాపురంకు చెందిన మహిపాల్ (35) హైదరాబాద్ రాంపల్లిలో ఆటోనడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గత నాలుగు రోజుల క్రితం సొంత గ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో మద్యం విపరీతంగా సేవిస్తూ మత్తులో ఉండేవాడు. బుధవారం ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి కృష్ణమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కొడకండ్ల

అసెంబ్లీలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీలో ఆమోదముద్ర వేసినందుకు బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఏఎంసీ డైరెక్టర్ వల్లబోజు రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధర్మారపు బిక్షపతి పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్ మండల యూత్ అధ్యక్షుడు యాకేష్ యాదవ్ కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ తో పాటు జిల్లా మండల స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు

నవతెలంగాణ-జఫర్‌గడ్



నీతికి నిజాయితీకి మరో పేరే కడియం శ్రీహరి, శ్రీహరి చేస్తున్న అభివద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల ఐలయ్య పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన బిక్షపతి, జిల్లా నాయకులు రాజేష్ నాయక్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రూ.800 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి సభకు వచ్చిన జనాన్ని చూసి తాటికొండ రాజయ్యకు భయం పట్టుకుందని, అందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నీతి నిజాయితీలకు మరో పేరైన కడియం శ్రీహరి తన సొంత ఇమేజ్ తోనే ఎమ్మెల్యేగా గెలిచాడని గుర్తు చేశారు.

ఈ సమావేశంలో నాయకులు సిహెచ్ కృష్ణమూర్తి, పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, మాజీ ఎంపిటిసి ఎడ్ల వెంకటస్వామి, ఇల్లందుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కనకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు భూక్య సురేష్, ఇల్లందుల బాబు, భూక్య రవి, సిహెచ్ శివయ్య, దేవేందర్, ఇల్లందుల మొగిలి, నల్లబోయిన రాజు, మంచాల అనిల్, వెంకట్రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



10 పరీక్షల్లో విద్యార్థిని, విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఎంఈవో పోతుగంటి నర్సయ్య విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పాయం శోభారాణితో కలిసి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఇష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, అన్నావఝ్జుల నరసింహమూర్తి, గుగులోతు బలరాంనాయక్, అశోక్, బైకాని వెంకటయ్య, రవికుమార్, శోభ, మరియ జత్రుత, రామకృష్ణ, మాలతి, మెహర్ఉన్నిసస్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్య, వైద్య, ఉపాధి రంగాలపై నిర్లక్ష్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా వైద్య ఉపాధి రంగాల ను నిర్లక్ష్యం చేసినట్లుగా ఉందనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రధాన ఆరు గ్యారెంటీ ల అమలుకు సరిపడా నిధులు కేటాయించలేదు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అంతంత మాత్రమే నిధులను కేటాయించారన్నారు. జిల్లాలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, విద్య వైద్య రంగాలకు జిల్లాకు ఉపయోగపడే విధంగా నిధులు కేటాయించలేదన్నారు. జిల్లాలో నిధులు లేక గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా నేరం నుంచి పలు ప్రాజెక్టులు సాగునీటి కాలువల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయాయి. వాటిని పూర్తి చేసేందుకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. పారిశ్రామిక క్యారిడారు పోసే లేకుండా పోయింది. ఉపాధి అవకాశం కల్పించేందుకు గాని జిల్లాలో ఎలాంటి పరిశ్రమ నెలకొల్పడానికి ప్రతిపాదన లేకపోవడం బాధాకరమైన విషయం. ఇప్పటికైనా బడ్జెట్లో జిల్లాకు ఉపయోగ పడే విధంగా సవరించి ప్రజలను ఆదుకునే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు.

రేషన్ కార్డులు, పెన్షన్‌లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జిల్లాలో అర్హులైన అందరికీ రేషన్ కార్డ్స్ అన్ని రకాల పెన్షన్స్ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం రాపర్తి రాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు 6 గ్యారంటీలు అమలు పేరుతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డ్స్, ఎన్షన్స్, ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజా సమస్యలు పట్టించు కోకపోవడం వలన బీఆర్ఎస్ ను ఓడించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి 16 నెలలు గడిచినా పేదలకు ఇచ్చిన ముఖ్యమైన వాగ్దానాలు అతిగతి లేకుండా పోయిందన్నారు. బడ్జెట్లో అయినా పూర్తిస్థాయిలో ఆరుగ్యారెంటీలు పరిస్థితి కనబడటం లేదన్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులు విద్య వైద్యం ఉద్యోగ అవకాశాలు వ్యవసాయ రంగం నిధులు తక్కువగానే కేటాయించడం ఈ బడ్జెట్లో జనగామ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టు సరిపోను డబ్బులు కేటాయించలేదన్నారు. అదేవిధంగా యువతకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు నిధులు ఈ బడ్జెట్లో లేవన్నారు.



ప్రతి సంక్షేమ పథకానికి అర్హతగా గుర్తించి రేషన్ కార్డులు ఇప్పటికీ ఇవ్వకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనుఅమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, బెల్లం కొండ వెంకటేష్, ముని గల రమేష్, ఎండి షబానా, బోడ నరేందర్, భూక్యచందునాయక్ చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య, బిట్లగణేష్లు పాల్గొన్నారు.

సమాజ చైతన్యంలో బంజారా ఉద్యోగులు ప్రత్యేకతను చాటాలి

- టీబీస్ డైరీ ఆవిష్కరణలో ఆర్డీవో గోపిరామ్



నవతెలంగాణ-జనగామ

సమాజచైతన్యంలో బంజారా ఉద్యోగులు ప్రత్యేకతను చాటాలి అని జనగామ ఆర్డీవో గోపిరామ్ అన్నారు. బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం డైరీ (టీబీస్) డైరీని ఆర్డిఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు దసురు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో పాల్గొని మాట్లాడుతూ ధృఢ సంకల్పంతో వేదికను ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతే తమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ 'తెలంగాణ బంజారా సేవా సంఘం' మునుముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ కౌన్సిలర్ అనిత వాంకుడు, కాలు రామనాయక్, లచ్చానాయక్, హరిలాల్ నాయక్, ధర్మ బిక్షం, రాష్ట్ర సంఘ బాధ్యులు బికోజి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య మల్లేష్ నాయక్, కోశాధికారి అజ్మీర రవి నాయక్, జిల్లా నాయకులు సంజీవనాయక్, రవీందర్‌నాయక్, లాల్మా నాయక్, కిమ్లానాయక్, రాములునాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-పాలకుర్తి

బీసీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, బీసీలు ఐక్యతతో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ బీసీలకు పిలుపునిచ్చారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదం తెలపడంతో గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరవ్ భార్గవ్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, నాయకులు లావుడియా భాస్కర్ నాయక్, గాదెపాక భాస్కర్,మొలుగూరి యాకయ్య గౌడ్, గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్, గంగు కృష్ణమూర్తి, వీరంనేని యాకాంతరావు, డాక్టర్ మేడారపు



సుధాకర్, మాదాసు హరీష్, పెనుగొండ రమేష్, చిలువేరు బాలరాజు, చిలువేరు సంపత్, నల్లమాస రమేష్, గాదెపాక ఎల్లయ్య, భూమండ్ల దండయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల బాల్యంబడిలోనే గడవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థిని, విద్యార్థుల బాల్యం బడిలోనే గడిపే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని బాలిక విద్యా విభాగం జిల్లా అధికారిని గౌసియా సూచించారు. మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్లో గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ లిజిబెత్ అధ్యక్షతన కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు రెవరెండ్ ఫాదర్ రాజారెడ్డి తో కలిసి గౌసియా మాట్లాడుతూ పాఠశాలలకు తల్లిదండ్రుల మద్దతు ఉన్నప్పుడే విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ప్రతిభను కనబరుస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగుతారని సూచించారు. పాఠశాలలకు విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడాలని సూచించారు. ప్రాథమిక విద్య నుండే విద్యార్థులు ప్రత్యేక దష్టిని కేంద్రీకరించాలని, ఉన్నత విద్య నాటికి ఉన్నత శిఖరాలకు రాణించే విధంగా దోహదపడుతుందని తెలిపారు.

విద్యార్థినీ విద్యార్థులు బడి బయట బాల్యాన్ని గడపకూడదని సూచించారు. విద్యతో పాటు క్రీడా రంగాలపై ప్రత్యేక దష్టి సాధించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థుల కళా ప్రదర్శనలు, సాంస్కతిక నత్యాలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థినీలు పది పరీక్షలకు సిద్ధం కావాలి

ఈనెల 21 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థినీలు సిద్ధం కావాలని బాలిక విద్యా వభాగం జిల్లా అధికారిని గౌసియా సూచించారు. గురువారం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థినీలకు పదవ తరగతి పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ఇంటర్ సెకండియర్ పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ప్రభుత్వం ఎంసెట్ కోచింగ్ కోసం ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఎంసెట్ వ్రాసే విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ ద్వారా ఇంటర్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని భైరపాక నవీనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనగామకు సర్వాయిపాపన్న జిల్లాగా నామకరణం చేయాలి

మార్చి 21 జనగామ చౌరస్తా దీక్ష

గౌడ సంఘాల సమన్వయ వేదిక పిలుపు

నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ జిల్లాకు బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని గౌడ సంఘాల సమన్వయ వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలోని సర్దార్‌సర్వాయిపాపన్న విగ్రహం వద్ద ఈనెల 21న గౌడ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే రిలే నిరాహార దీక్షవాల్ పోస్టర్‌ను గౌడ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర నాయకులు పోడిశెట్టి వెంకన్న గౌడ్, జిల్లా అధ్యక్షులు తండ రమేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కమ్మగాని నాగన్నగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కో-ఆర్డినేటర్ మొలుగూరి యాకయ్య గౌడ్ లు పోస్టర్ను ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో పోడిశెట్టి వెంకన్నగౌడ్, తండ రమేష్‌గౌడ్, పులి గణేష్‌గౌడ్, మొలుగూరి యాకయ్యగౌడ్, పోశాల వెంకన్నగౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, నలమాస రమేష్ గౌడ్, కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు గౌడ్, నారగోని ఎల్లయ్య గౌడ్ పులి భాస్కర్ గౌడ్, గాదెపాక భాస్కర్, సలేంద్ర శ్రీనివాస్‌యాదవ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సజావుగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వానాభాషా షేక్ తెలిపారు. స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల/ జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్ పరీక్ష తీరును బుధవారం కలెక్టర్ రిజ్వాన్‌బాషా‌షేక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ గదిలో పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా చూసి విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ల గురించి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సెంటర్లో ఏర్పాటుచేసిన మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డిఐఈఓ జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-నర్మెట్ట

తండాలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జనగామ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సూర్య బండ తండాలోమఎస్ఆర్ఈజీఎస్ డెవలప్మెంట్ ఫండ్స్ రూ.16 లక్షలతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, ఓబిసి సేల్ రాష్ట్ర కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భుక్య జయరాం నాయక్, నాయకులు వాలబోజు శ్రీనివాస్, గొల్లపల్లి బాలచందర్ గౌడ్, బుర్రనరేష్ గౌడ్, భుక్య శంకర్ నాయక్, భుక్య హరిసింగ్ నాయక్, భుక్య రమేష్, చందర్, నరేందర్, మహేందర్, శ్రీకాంత్, ప్రవీణ్,లింగాన్ని, రవి, రమేష్, కేలోత్ పుల్య, కెలోత్ మోహన్, మానిక్ రావ్ శ్రీకాంత్ సూమన్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని తిడుగు గ్రామంలో బుధవా రంస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధా నోపాధ్యాయులు సదానందం అధ్యక్షతన తిడుగు గ్రా మ యువత ఆధ్వర్యంలో 10వ, తరగతి పరీక్షార్థులైన విద్యార్థులకు ఉచితంగా స్టే షనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, యువత, కేయూన్యాయ విద్యార్థులు గడేసందు స్టాలిన్, స్వేరోస్ జనగామ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్, జట్టి రవికుమార్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

విద్యార్థులు ఆత్మవిశ్వా సంతో ఉండి పదవ తరగతి ప రీక్షలు రాయాలని తమ్మడపల్లి -జి ఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యాయుడు సీతారామయ్య సూచించారు. బుధవారం మం డలంలోని తమ్మడపల్లి (జీ) ఉన్నతపాఠశాలలో 9వ.తరగతి విద్యార్థులు 10వ.తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరావు,ఆరోగ్యరెడ్డి, సంపత్ కుమార్, సురేష్, రవీందర్ రెడ్డి, ఉమామహేశ్వరీ, పిటిశిరంశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

13 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేయాలి

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం నిబంధనల మేరకు కొత్తగా ఏర్పడిన జిల్లా లోని స్టేషన్ఘన్పూర్ మున్సి పాలిటీ పరిధిలోని ఉద్యోగులకు 13శాతం హెచ్ఆర్ఏ వర్తింపచేయాలని టీఎస్‌యూటీఎఫ్ జి ల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థా నిక కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ గా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చినందున నిబంధనల మేరకు స్టేషన్ ఘన్పూర్ తో పాటు చుట్టూ 8 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు హెచ్ఆర్ఏ 13 శాతం వచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల స్థాయి అధికారులపై రుజువులేని ఆరోపణలు చేస్తే సహించేది లేదని తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ నిజనిర్ధారణ లేకుండానే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారంతో ప్రచారాలను నిర్వహించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్న వారితోపాటు వాట్సప్ గ్రూపుల అడ్మిన్ లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ రాకేష్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

అమరులైన మాదిగ వీరులకు విజయం అంకితం

నవతెలంగాణ-నర్మెట్ట

ఎస్సీ ఏబీసీడీ వర్గకరణ విజయం అమరులైన మా దిగ వీ రులకు ఈ విజయం అంకితమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర జి ల్లా నాయకులు చుంచు రాజు మా దిగ, జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొంపెల్లి అంబేద్కర్‌మాదిగ, కంతిచరన్‌మాదిగ, ఇరుగు కృష్ణ మూర్తిమాదిగ, బిచాల వంశీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీ నారాయణ, బుక్య జయరాంలు అన్నారు. 30 ఏళ్ల మాదిగల చిరకాల ఆకాంక్ష మందకృష్ణ మాదిగ పోరాటానికి నిండు అసెంబ్లీలో ఆమోదముద్ర వేసిన సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో అంబరాన్ని అంటేలా సంబరాలు చేసుకున్నారు.

నిషేధిత వస్తువులను విక్రయిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-పాలకుర్తి



నిషేధిత వస్తువులను, గుట్కాలను విక్రయిస్తే చర్యలు తప్పవని పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రం లోని గుల్ల రమేష్ కిరాణా షాపులో పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించిన పవన్‌కుమార్ ప్రభుత్వ నిషేధిత ఆర్ఆర్‌టుబాకో,అంబర్, జీకే అంబ ర్ వీఐటుబాకో, విమల్ గుట్కాను స్వాధీనం చేసుకుని సరఫరా చేస్తున్న, విక్రయిస్తున్న వ్యక్తులపై కేసునమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ చిల్పూరు మండలం దేశాయి తండకు చెందిన భూక్య సుమన్ హైదరాబాదుకు చెందిన గుర్తుతెలియని వ్యక్తుల నుండి తక్కువ ధర కు ప్రభుత్వ నిషేధిత వస్తువులను కొనుగోలు చేసి పాలకుర్తి మండల కేంద్రంలోని కిరాణ షాపులలో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నాడని తెలిపారు. నిషేధిత వస్తువులను, గుట్కాలను విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకొని సుమారు 21 వేల నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకొని బాధ్యులపై కేసు నమోదు చేశామని తెలిపారు.దాడుల్లో పోలీస్ సిబ్బంది రమేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
గురువారం మార్చి 20, 2025 www.navatelangana.com



సీపీఐ(ఎం) అధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి

నవతెలంగాణ-గార

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిజం నవాబు,పెత్తందార్లు, భూస్వాములపై మాటలతో తూటాలు పేల్చిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. స్ధానిక మంగపతిరావు భవనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఉన్నత వర్గంలో జన్మించిన మల్లు స్వరాజ్యం చిన్నతనం నుంచే పోరాట తత్వాన్ని అలవరచుకొని కమ్యూనిస్టు పార్టీ లో చురుకైన పాత్ర పోషిస్తూ నాటి తరం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య లాంటి మహనీయులతో సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాలు భూమి ని పంచడం, తెలంగాణ ప్రజలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేయడంలో తనదైన పాత్ర పోషించారని అన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు తాళ్లపల్లి రమా, అలవాల రామకష్ణ, సంగు నాగరాజు, ఎస్. ఉమావతి, పద్మ, టి.నాగేశ్వరరావు, రాంబాబు,కార్మికులు ఉన్నారు.

తొర్రూరు : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవ ధృవ తార మల్లు స్వరాజ్యం అమ్మ అని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత అన్నారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం తతీయ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో మహిళలందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, తిమ్మిడి రమ, ఎల్లమ్మ, వీరమ్మ ,సునీత , స్వరూప ,రిత్విక, అఖిల, పూర్ణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో...
కూల్‌వాటర్ రెఫ్రిజిరేటర్ ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్వేత కూల్‌వాటర్ రిఫ్రిజిరేటర్లను బుధవారం ప్రారంభించారు. కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బెజ్జం భరత్‌కుమార్ తన తండ్రి కీ.శే. బెజ్జం వెంకన్న మొదటి వర్ధంతి సందర్భంగా తన తండ్రి జ్ఞాపకార్థం తనసోదరుడు కీ.శే. బెజ్జం రంజిత్‌కుమార్ కేసముద్రం వీఆర్ఏ పేరిట స్థాపించిన రంజిత్ సేవ సమితి ఆధ్వర్యంలో రిఫ్రిజిరేటర్లు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కార్యాలయానికి వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు, ఎండాకాలం దశ్య దాహార్తి తీర్చుకోవడం ఏర్పాటు చేసినందుకు బెజ్జం భరత్ కుమార్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గోలి కోమల, మండల గిర్దవార్లు మల్లయ్య, శభానా బాను, ఏఎస్ఓ సుమలత, జూనియర్ అసిస్టెంట్ లు నారాయణ, రమ, సమ్మయ్య, అర్షద్, రికార్డ్ అసిస్టెంట్ లు మహేష్, చరణ్, అటెండర్స్ సమ్మయ్య వీరయ్య, సాలమ్మ ఆపరేటర్ నరేష్, కార్తీక్, వసంత తదితరులు పాల్గొన్నారు



మరిపెడ అంగడి వేలం రూ.26.02లక్షలు

- వేలంలో దక్కించుకున్న బానోతు కిషన్
- ఏడాది పాటు టెండర్ కొనసాగింపు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మునిసిపాలిటీ అంగడి, తాయి బజార్ ఏడాదికి ఓపెన్ వేలం బుధవారం నిర్వహించగా కున్యతండాకు చెందిన మాజీ వార్డు కౌన్సిలర్ బానోతు కిషన్ రూ.26.02లక్షలకు దక్కించుకున్నట్లు మునిసిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలో నలుగురు పోటీ పడగా హెూరా హెూరీగా పాట కొనసాగింది. గతేడాది మొత్తం రూ.14.36లక్షలు పలికిన టెండర్ వేలం ఈ సారి 12 లక్షలు అధికంగా పలకడంతో మునిసిపాలిటీకి కాస్తా ఆదాయం పెరిగింది. టెండర్ గెలుచుకున్న వారు మొత్తంలో 1/3 నగదు మునిసిపాలిటీకి వారం రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ నరేష్‌రెడ్డి స్పష్టం చేశారు.ఈ ప్రక్రియలో భాగంగా తొలుత రూ.3.58లక్షలు పాట దక్కించుకున్న ముందస్తుగా చెల్లించారని మిగత నగదు, తొమ్మిది చెక్కులు, స్టాంప్ డ్యూటీ ఛార్జీలు చెల్లించి వారంలోగా మునిసిపాలిటీకి అందిస్తే ఏప్రిల్ 1వ తేదీ నుంచి వారికి అప్పగిస్తామన్నారు. లేని పక్షంలో నిర్ణిత గడువు ముగిశాకా మునిసిపాలిటీ నిబంధనల ప్రకారం ముందస్తుగా చెల్లించిన నగదు రీఫండ్ చేయటం ఉండదని, మళ్లీ టెండర్లను పిలవటం జరుగుతుందన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలి

సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని తాళ్లపూసపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మధ్యన భోజన కార్మికులతో సమావేశమైన సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి, జల్లే జయరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అనేక సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు 10వేల వేతనం ఇస్తామని చెప్పి సంవత్సర కాలం దాటుతున్న ఇప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేల రూపాయల వేతనం ఇవ్వాలని, వంట సామాగ్రి అందించాలని, వంటగ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, వంటగదులు లేని పాఠశాలల్లో వంటగదులు నిర్మించాలని పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల యాదమ్మ తీగల స్వాతి పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో శ్రమించాలి

నవతెలంగాణ పెద్దవంగర

విద్యార్థులు లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో శ్రమించాలని ప్రధానోపాధ్యాయులు కళాధర్, లీలశోభరాణి అన్నారు. మండలంలోని అవుతాపురం, బొమ్మకల్ గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కతిక కార్యక్రమాల్లో పాల్గొని



ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్షీరసాగర్ రవికుమార్, గంగిశెట్టి రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, నరసయ్య ,మహబూబ్ అలీ, సురేందర్, సమ్మయ్య సోమయ్య, రామతార, సురేష్, ప్రవీణ్, రమేష్ బాబు, భాస్కర్, రవీందర్, ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో భవన నిర్మాణ కార్మికులు

-ఇసుకకు అనుమతులు లేక నిలిచిపోతున్న నిర్మాణ పనులు..
నేడు కలెక్టరేట్‌కు ధర్నాకు కార్మికుల సిద్ధం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలలు,4 మున్సిపాలిటీ పట్టణాలలో సుమారు లక్ష మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నట్లు సమాచారం. ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు చెందిన పేదలు రోజువారి పనులలో భాగంగా భవన నిర్మాణ రంగంలో దొరికే పనులకు వెళుతున్నారు. రోజురోజుకు గృహ నిర్మాణాలు ఆధునీకరణ భవనాలు పెరుగుతుండడంతో భవననిర్మాణ రంగానికి అనుసంధానంగా ఉన్న 58 రకాలకు చెందిన కార్మికులకు జీవన ఉపాధిగా ఉండే భవన నిర్మాణం పనులు రాను రాను తీవ్రమైన కొరత ఏర్పడుతుంది. ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలతో 'ఉచితంగా లభించే ఇసుక కూడా



వ్యాపార సరుకుగా మారింది". దీంతో నిర్మాణ రంగం కుటుపడుతుంది. ఇసుక మాఫియా చేతిలో పడి వ్యాపార సరుకుగా మారడంతో ఇసుక రేట్లు పెంచి ఇసుక మాఫియా చేతుల్లో ఉండడంతో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక విలవిలలాడుతున్నారు. ఇసుక ధరలు పెరగడంతో పాటు సిమెంటు, ఐరన్, కంకర ప్లాస్టిక్ పైపులు ,పెయింట్ తదితర మెటీరియల్‌కు ధరలు పెరగడంతో సామాన్యులు ఇల్లు కట్టుకోలే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకుంది. ఇసుక ఖరీదైన సరుకుగా మారడంతో భవన నిర్మాణ పనులు జరగకపోగా కార్మికులకు చేతినిండా పని లేక పూట గడవని రోజులు అనేకం ఉన్నాయని భవన నిర్మాణ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "ఇసుక పాలసీ" ప్రకటించిన తర్వాత కూడా ఇసుక దొరకడం లేదు గతంలో ట్రాక్టర్‌కు రూ.7వేల నుండి 10వేల వరకు పలికిన ధర, నేడు ఇసుక ఫ్రీగా వస్తుందని ఎంతగానో ఎదురుచూస్తున్న గృహ లబ్దిదారులకు, భవన నిర్మాణ కార్మికులకు నిరాశ కలిగిస్తుందని కార్మికులు వాపోతున్నారు.

ఇసుక కొరత లేకుండా చూడాలి

బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ రంగంలో పని కోసం వస్తున్న కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. భవన నిర్మాణ రంగంలో భారతదేశంలోని ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ చత్తీస్గడ్ బీహార్ రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ గుజరాత్ తదితర రాష్ట్రాల నుండి వేలాది మంది కార్మికులు మహబూబాద్ జిల్లాలో జీవన ఉపాధి పొందుతున్నారు. ఇసుక కొరత విధించడం వలన కార్మికులకు పనులు దొరకక పస్తులు ఉంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇసుక పాలసీని పకడ్బందీగా అమలు చేయాలి.



-బొడ్డు వెంకన్న
(వలస కార్మిక సంఘం-సిఐటియు రాష్ట్ర నాయకులు)

కార్మికులు కలెక్టరేట్‌కు తరలిరావాలి

నేడు (తెలంగాణ బిల్డింగ్ అండ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు) ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్‌కు కార్మికులు తరలి రావాలి. ఇసుక అనుమతులు ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డులో కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10న జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించాం. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని భావించి చలో కలెక్టరేట్‌కు తరలి వెళుతున్నాం. జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి.



-కొండ ఉప్పలయ్య జిల్లా అధ్యక్షులు
(సిడబ్ల్యూఎఫ్ఐ-సిఐటియు)

ఇసుకను ఉచితంగా అందించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నా నేపథ్యంలో నూతన ఇండ్ల నిర్మాణానికి అట్లాగే పాత ఇండ్ల రిపేరుకు ప్రతి లబ్ధిదారునికి ఉచితంగా ఇసుక అందించాలి. పెండ్లి కార్యక్రమం ఉన్నందున ఇంటికి మరమ్మతులు చేపడుతుండగా ఇసుక తీసుకు రావడానికి అనుమతులు ఇవ్వక పోవడంతో పనులు నిలిచి పోయినట్టు గహ యజమానులు ఆరోపి స్తున్నారు. ఇసుక లేకపోవడంతో ఇల్లు పూర్తిగాక పోవడంతో ఫంక్షన్ వాయిదా వేసుకుంటున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చిన్న చిన్న ఇంటి నిర్మాణ పనులు చేసుకుంటున్న లబ్దిదారునికి ఇసుకను తోలుకోవడానికి అధికారులు అనుమతులు ఇవ్వాలి.



-తప్పెట్ల మురళి (గృహ యజమాని,వెంకంపాడు-మరిపెడ)

పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై పోరాటాలు

బడ్జెట్ కాగితాల్లోనే పెంచుతూ ఖర్చును తుంచుతారా?
కేవీపీఎస్ జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లాఉపాధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో 3.04965 కోట్ల రూ. లతో నేడు బడ్జెట్ పెట్టిందని షెడ్యూల్డ్ కులాల సంక్షేమం క్రింద 40.232 కోట్ల రూ.లు కేటాయించిందని ఈ బడ్జెట్ ప్రతి ఏటా కాగితాల్లోనే అంకెలు పెరుగుతున్నాయని ఖర్చు మాత్రం తుంచుతున్నారని విమర్శించారు బడ్జెట్లో కేటాయించిన ప్రతి పైసలు దళిత సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు గత ఏడాది ఖర్చు చేయని బడ్జెట్లో ఈ ఏడాది బడ్జెట్ తో క్యారీ ఫార్వర్డ్ చేసి ఖర్చు చేయాలన్నారు. నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హెూటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు



కొనసాగున్నాయని ఆవేదన వ్యక్తం చేవారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు.ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం జస్టిస్ పున్నయ్య కమిషన్ నాటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో కులవివక్ష అంటరానితనంపై ప్రతిఘటన పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, చింత ఎల్లయ్య, మందుల మహేందర్, మందుల యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు పెంట్రుక వెంకట్రాములు, సోమారపు ఎల్లయ్య, నిడిగొండ చంటి సదువాల అనిల్ కుమార్ శేషం ప్రశాంత్ మచ్చ వెంకన్న కొమ్ము శ్రీను సూర్ణపు రాజు తదితరులు పాల్గొన్నారు.

వేసవికాలం దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ మహబూబాబాద్

వాతావరణ మార్పులు అనుగుణంగా వేసవికాలం దష్ట జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని వడదెబ్బ, ఎండదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రాస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారిలతో జిల్లాస్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తు వడదెబ్బ నుండి ఎలా చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అన్ని సాధనాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య, అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశం అనంతరం ఎండదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహ



బూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఏ ఓ విజయనిర్మల, ఉద్యానవ, శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతికుమార్ పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలి

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
జిల్లా ఎస్పీ సుధీరు రామ్నాథ్ కేక
నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ బుధవారం నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా స్టేషన్ ఆవరణ, సిబ్బంది బస చేసే ప్రాంతాలు, స్టేషన్ గదులు పరిశీలించి, పరిశుభ్రతపై ఆరా తీశారు. ఆ తర్వాత స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ, ప్రస్తుతమున్న కేసుల విచారణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి దర్యాప్తు వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఉండాలని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా, నాణ్యతతో దర్యాప్తు చేయాలని సూచనలు ఇచ్చారు.జిల్లాలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా విద్యావంతులు ఎక్కువగా ఈ నేరాలకు గురవుతున్నారని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగ్స్, ఫేక్ లింక్స్, మోసపూరిత యాప్స్ ద్వారా యువత నష్టపోతున్నారని, అందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు



చేపట్టాలని, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. స్టేషన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు 24/7 అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని చెప్పారు. స్వయంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డీఎస్పీ కష్ణ కిషోర్, తొర్రూర్ సీఐ గణేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



23న ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 23న హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ ఉమ్మడి డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల కుమార్ కోరారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ మాజీ కార్యదర్శి యనమల కిరణ్, మెరుగు రమేష్, బొల్లం సుధాకర్, లాకావత్ యాదగిరి, బొల్లం సుధాకర్,సిరికొండ విక్రమ్, ఓలాద్రి వెంకన్న, సాయి నాథ్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీవో పరిశీలన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలం కేంద్రంలో శ్రీశక్తిమహిళా భవన్‌లో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును పరిశీలించిన మహబూబాబాద్ సిడిపిఓ శిరీష కేసముద్రం మండలంలోని నాలుగు సెక్టార్లను కలవల,ఇనుగుర్తి, కేసముద్రం పెనుగొండ నాలుగు సెక్టార్లో సుమారుగా 130 అంగన్వాడి కేంద్రాల టీచర్స్ హాజరు కావడం జరిగింది. వీరందరినీ కేసముద్రం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఒక్కొక్క సెక్టార్‌లో ఉన్న అంగన్వాడి టీచర్స్‌ని పనితీరును పరిశీలించడం జరిగింది. పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఒక్క పూట బడి నిర్వహణ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించాలని, పోషణ అభియాన్ 6 నెలల నుండి మూడు సంవత్సరాలు వయసు కలిగిన పిల్లలకి బాలామతం ఆధార లింకుతో ముఖచిత్రాన్ని ఆప్ ద్వారా పొందుపరచాలని పోషణ్ ట్రాకర్,ఎన్ హెచ్ పి ఏ అప్ లను ప్రతి విద్యార్థి యొక్క పెరుగుదల వయస్సు వారికి అందించాల్సిన పోషకాహారం ఇవన్నీ సక్రమంగా ఆ యాప్ లో పొందుపరచాలని లేని ఎడల అంగన్వాడి టీచర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్స్ దుర్గ, ప్రేమ జ్యోతి,విజయ, పోషణ అభియాన్ సూపర్వైజర్ హరీష, తదితరులు పాల్గొన్నారు.



టీబీ నియంత్రణ కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ నెల 24న జరగబోయే టి.బి నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర అధికారులు పంపించిన పోస్టర్లను కరపత్రాలను జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ సంబందిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలోని ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, టీబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, కోఆర్డినేటర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సులు, డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు శిక్షణ



నవతెలంగాణ - ములుగు

డిజిటలైజేషన్‌లో భాగంగా ములుగు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయ సమావేశం మందిరంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, డాటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై ఒక్క రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య సేవల కోసం వచ్చే రోగుల వివరాలను ఎలక్ట్రానిక్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నారు. తద్వారా తక్కువ టైంలో రోగికి మెరుగైన వైద్య సేవలు అందించొచ్చని తెలిపారు. వరంగల్ జిల్లానుంచి కిరణ్మయి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ములుగు జిల్లా డిడిఎం ప్రవీణ్, డిపిహెచ్ఎన్ఓ శకుంతల, ఎస్ఓ స్వరూప రాణి, హెల్త్ ఎడ్యుకేషన్ అరుణ, డిడిఎం నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు రిఫ్రిజిరేటర్ బహుకరణ



నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలకు బుధవారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు సుమారు 30 వేల రూపాయల విలువచేసే రిఫ్రిజిరేటర్ బహూకరించారు. 1996 - 97 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఇరుసవడ్ల బిక్షపతి శ్రీనివాస్ ఫిదాయాతుల్లా బాబా వారితోతోపాటు చదివిన విద్యార్థుల వద్ద కొంత విరాళంగా సేకరించి రిఫ్రిజిరేటర్ కొని బుధవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇన్‌చార్జి ఎంఈఓ పొదెం మేనకకు అందజేశారు. వేసవిలో విద్యార్థులకు చల్లటి నీళ్ళు అందించాలనే సంకల్పంతో రిఫ్రిజిరేటర్ బహుకరించి పాఠశాలపై వారికి ఉన్న మమకారంను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అజయ్, సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులే



నవతెలంగాణ-చిట్యాల

ప్రతి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులేనని నైన్‌పాక విద్యా ర్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. బుధవారం మండలంలోని నైన్ పాక ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి వారి ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యురాలు ఊర్మిళ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఎంపీపీఎస్ కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు బి నాగరాజు వ్యవహరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కైరున్నీసా హాజరయ్యారు. ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్, ఇక్రమొద్దీన్, సదానందం, అనిల్ గవస్కర్, హసీనా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు తరగతుల వారీగా విద్యాబోధన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిం చడం వల్ల భవిష్యత్తులో ఈ వృత్తిని ఎంచుకోవడానికి వారికి అనుభవ పూర్వకంగా తెలుస్తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు కే కుమారస్వామి, జి దేవేంద్ర,కే జలంధర్, ఎం శ్రీధర్, డి చంద్రమౌళి, జి స్వర్ణలత, జి అనూష, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి : మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-వెంకటాపురం

గోదావరి నది నుండి ఇసుకను తరలించేందుకు ఎటువంటి అనుమ తులు లేకుండా కంకర తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పీటీసీ పంక రాములు అన్నారు. బుధవారం గోదావరి నదిలో మూడు కిలోమీటర్ల మేర అక్రమ కంకర తరలించి రోడ్డు పనులు చేస్తున్నారన్నారు. అక్రమ మార్గంలో పట్టాలు పొందిన కొందరు తమ పొలాల్లో ఇసుకమేటాలు వేశాయని తప్పుడు దవపత్రాలతో అధికారులను తప్పుదోవ పట్టించారని అన్నారు. 130 మంది రైతులు భూముల్లో వ్యవసాయం చేస్తుంటే అధికా రులు ఇద్దరికే ఎట్లా పట్టాలు చేస్తారని అన్నారు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు, సత్యం సత్యం, రైతులు ఉన్నారు.

ఆలయానికి 150 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయం లో ఏప్రిల్ 6న జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి 150 కేజీల బియ్యాన్ని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌కు అందజేశారు. వెలుతుర్లపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల నర్సింగరావు. వెంకటేశ్వర రాజు(మెకానిక్) లు 150 కేజీల బియ్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే...

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం కారణంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కాటారం మండలంలో సంబరాలు నిర్వహించారు. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంచారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో వెంటనే ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్, మండల ఉపాధ్యక్షుడు మంతెన శ్రావణ్, మంతెన శ్రీనివాస్, కోలుగూరి రాజు, కుమార్ పాల్గొన్నారు.

కులగణన దేశానికి ఆదర్శం : జయరాం రెడ్డి

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన భారతదేశానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటంతో పాటు తెలంగాణ క్యాబినెట్ వర్గంలోని మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జయరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదముద్ర తెలిపిన ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య, చాదా మల్లయ్య, మాసిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న టేకు దిమ్మెలు పట్టివేత

వాహనం సీజ్



నవతెలంగాణ-వెంకటాపురం

అక్రమంగా వాహనంలో తరలిస్తున్న మూడు టేకు దిమ్మలను అటవీ శాఖ అధికారులు మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో సంబంధించిన వివరాలను రేంజర్ వంశీ కృష్ణ వెల్లడించారు. అక్రమంగా కలపను రవాణా చేస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మండల పరిధి ఆలుబాక సమీపంలో అటవీశాఖ సిబ్బంది మంగళవారం రాత్రి కాపు కాసారు. అటవీశాఖ సిబ్బందిని చూసిన వాహన డ్రైవర్ వాహనాన్ని నిలుపుదల చేసి పరారైనట్లు అధికారులు తెలిపారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో మూడు టేకుమ ముద్దులు ఉం డటంతో వాహనాన్ని అటవీశాఖ కార్యాలయానికి తరలించామన్నారు. 0.79 సీఎంటిలో కలపను తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. వాటి విలువ సుమారు రూ.1,3000 ఉంటుందని వివరించారు.

10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ - ములుగు

మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీ క్షల నిర్వహణ భాగస్వామ్యం అయిన విద్యాశాఖ సిబ్బందికి, పరీక్షలు రాయబోతు న్న జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు ముందస్తుగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆల్ ది బెస్ట్ తెలిపారు. పరీక్ష పూర్తయ్యే వరకు కరెంట్ కోతలు ఉండకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీసం ఇద్దరూ పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది మెడికల్ కిట్‌తో అందుబాటులో ఉండాలని సూచించారు.పదవ తరగతి పరీక్షలలో డ్యూటీ కేటాయించబడిన సిబ్బంది గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాల న్నారు. సిబ్బంది అందరికీ చీఫ్ సూపరిండెంట్ ఫోటో అటేస్టేషన్ తో ఐడి కార్డ్స్ అందజేయాలన్నారు. చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లకు ముందు రోజు శిక్షణ ఇవ్వాలన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నా పత్రాలు తీసుకువచ్చేటప్పుడు పోలీస్ ఎస్కార్ట్‌తో బయలుదేరాలన్నారు. ప్రతిరోజు ఇన్విజిలేటర్లకు డ్రా ద్వారా రూమ్ అలాట్మెంట్ చేయాలన్నారు. డీఈఓ కార్యాలయానికి మొదటి అరగంటలోగా విధిగా విద్యార్థుల హాజరు తెలుపాలన్నారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎస్, డిఓ లు పరీక్ష ప్రారంభం ముందు ప్రశ్నాపత్రాల ప్యాకెట్ తప్పకుండా సీసీ కెమెరాలో రికార్డు అయ్యేలా ఓపెన్ చేయాలన్నారు. పరీక్ష అనంతరం సమాధాన పత్రాల ప్యాకింగ్ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయ్యేలా ప్యాక్ చేసి సీల్ చేయాలన్నారు. పరీక్ష అనంతరం సమాధాన పత్రాల సీల్డ్ ప్యాకెట్ పోస్ట్ ఆఫీస్‌లో సంబంధిత సిఎస్, డివో, పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో డిపాజిట్ చేయాలాన్నారు.

విద్యార్థులకు సూచనలు

విద్యార్థులు ఒకరోజు ముందే మీ హాల్ టికెట్ పై పేర్కొన్న పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలన్నారు. పరీక్ష జరిగే ప్రతిరోజు విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎవరూ కూడా మీ పాఠశాలకు సంబంధించిన యూనిఫామ్ ధరించి పరీక్షా కేంద్రానికి రాకూడదన్నారు. కన్నాయిగూడెం మండలంలోని విద్యార్థులకు ఏటూరునాగారం వెళ్ళుటకు ఉదయం 7:30నిమిషాలకు ఆర్టీసీ బస్సు ప్రత్యేకంగా నడపబడుతుందన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి విద్యార్థులకు బస్టాండ్ నుండి 8 నుండి 8:30 మధ్యలో ఆర్టీసి బస్సు నడపబడుతుందన్నారు. విద్యార్థులు మొదటి రోజు ఎటువంటి హడావుడి, ఫోబియాకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు.

బస్సు వేళలో మార్పు : వరంగల్ -2 డిపో మేనేజర్ వి జ్యోత్స్న

ములుగు జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం ఎస్ఎస్సి పరీక్షల దృష్ట్యా శుక్రవారం నుంచి కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి బస్సు ఉదయం 6.30 గంటలకు బదులుగా ఉదయం 7.30 కు మార్పు బడిందని వరంగల్ -2 డిపో మేనేజర్ వి జ్యోత్స్న బుధవారం తెలిపారు. బండారుపల్లి మోడల్ స్కూల్ కి పది పరీక్షల దృష్ట్యా ప్రత్యేకంగా ఒక ట్రిప్ ములుగు బస్ స్టాండ్ నుండి ఉదయం 8.30 గంటలకు బండారుపల్లి కి నడపడం జరుగుతుందన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు : ఎంఈఓ జివివి సత్యనారాయణ

వెంకటాపురం : ఈనెల 21 నుంచి వచ్చే నెల 30 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ తెలిపారు. మండలంలో వివిధ పాఠశాలలకు చెందిన 275 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి సౌకర్యాలు తలెత్తకుండా మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135మంది, ఏజిహెచ్ చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల సూపరింటెండెంట్‌గా ఎస్ ఆనందరావు, డిపార్మెంటల్ ఆఫీసర్‌గా కే రవీందర్, ఏ జి హెచ్ చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో సోమల, డిపార్మెంటల్ ఆఫీసర్‌గా వేణును నియమించినట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.



అన్ని ఏర్పాట్లు పూర్తి : ఇన్చార్జి ఎంఈఓ

మహదేవపూర్ : 21 నుండి పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని మహాదేవపూర్ మండల ఇన్‌చార్జి ఎంఈఓ ప్రకాష్ బాబు తెలిపారు. మండలంలోని మొత్తం 403 విద్యార్థులు పరీక్షలు హాజరవుతారని పేర్కొన్నారు. ఇందులో కాళేశ్వరం బొమ్మపూర్ తెలుగు మీడియం విద్యార్థులు, ఉర్దూ మీడియం నలుగురు పరీక్షలు రాస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం సిబ్బంది 24 మంది, ఇద్దరు సూపరింటెండెం ట్‌లు, ఇద్దరు డిపార్మెంట్ ఆఫీసర్లు, పోలీసులు, వైద్య సేవలు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం9:30గంటలకు హాజరు కావాలని, ఐదు నిమిషాలు మినహాయింపు ఉన్నదని, ఆ తరువాత అనుమతించరని పేర్కొన్నారు

పదిలో వందశాతం ఉత్తీర్ణత లక్ష్యం !

● విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న టీచర్లు

● రేపటి నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు

● ఏర్పాట్లు చేస్తున్న విద్యాశాఖ

నవతెలంగాణ-మల్హర్‌రావు

పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా వందశాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆర్నెల్లుగా ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. చదువులో వెనుబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని సందేహాలు నివృత్తి చేస్తున్నారు. మండలంలో మొత్తం 5 హస్కూల్స్, ఒక మోడల్ స్కూల్, ఒక కస్తూరిబ్బా పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మొత్తం విద్యార్థులు 152 మంది విద్యానభ్యసిస్తున్నారు. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు నిర్వహించే వార్షి పరీక్షలకు వీరు ఫీజు చెల్లించి ఉన్నారు. రోజు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా వైద్య, ఆరో గ్యశాఖ ఆధ్వర్యంలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలను నియమిస్తారు. వారి వద్ద ఓఆర్ఎస్‌ఈతోపాటు ప్రథ మ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుతారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తారు. నీడకోసం అవసరమైన చోట షామియానాలు ఏర్పాటు చేస్తారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తారు. సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, బుక్షాళ్లు మూసి వేయాలని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశాదు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా మండల విద్యాశాఖ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది.



మాస్ కాపీయింగ్కు తావులేకుండా...

జిల్లాలో మాస్ కాపీయింగ్కు తావులేకుండా జిల్లా విద్యాశాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. చూచిరాతలు, అవకతవకలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సౌకర్యంగా ఆర్టీసీ అధికారుల సహకారంతో బస్సులు నడిపించేలా చర్యలు తీసుకుంటోంది.

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

● ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్

ఏరియా ఉపాధ్యక్షులు తడుక కుమారస్వామి గౌడ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నడక తప్పనిసరి అని ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ ఏరియా ఉపాధ్యక్షుడు తడుక కుమారస్వామి గౌడ్ అన్నారు. బుధవారం భూపాలపల్లి పట్టణంలోని జయశంకర్ పార్కు ఆవరణలో వాకర్స్ నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మానికి గవర్నర్ కూరాకుల భారతి అధ్యక్షత వహించగా కుమారస్వామి గౌడ్ హాజరై మాట్లాడారు. నడకతో పాటు మానసిక ప్రశాంతతకు యోగా ధ్యానాలు కూడా అవసరమని సూచించారు. ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కేవలం నడక కోసమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటుందని తెలిపారు. చీఫ్ కోఆర్డినేటర్ జంగా గోపాల్ రెడ్డి, క్యాబినెట్ సెక్రెటరీ బూర రామచందర్ పలు విషయాలపై వివరించారు. హార్ట్‌ఫుల్ నెస్ యోగ సంస్థ నోడల్ కోఆర్డినేటర్ లక్ష్మణ్ ధ్యానం గురించి అవగాహన కల్పించారు. జయశంకర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు రొడ్డ రవీందర్,కార్యదర్శి కోల తిరుపతి గౌడ్,కోశాధికారి గూడేపు రఘు, గౌరవ అధ్యక్షులు బిల్లా రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు కటుకోజ్వల రాజు, ప్రచార కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ సలహాదారుడు మూర్తి, అంబేద్కర్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంతెన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ కన్ష్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్‌ను బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని నియమించారు. ఉపాధ్యక్షులుగా జిల్లపల్లి సతీష్, చిలకాని రాజయ్య, అనసూర్య. ప్రధాన కార్యదర్శిగా కుడుదుల వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా బల్ల శ్రావణ్ కుమార్, బండారి లావణ్య, లక్ష్మీరాజ్యం, కోశాధికారిగా ఈర్ల రవి. కార్యవర్గ సభ్యులుగా మమత, కుమ్మరి బాబు, భైరవైన ఓదెలు,రాణి,మేకల సమ్మయ్య కుంచాల రమేష్, మిట్టికాల వీరాంజనేయులు, కౌన్సిల్ సభ్యులు గా జోడే స్వామి, అనిత, కాయిత పద్మ, ఉదరగట్టయ్య, సూదుల రాజేశ్వరి, లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బిల్డింగ్ కనెక్షన్ రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టింబర్ ఓనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ పైజల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సామెల్ అండ్ టింబర్ ఓనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా మహమ్మద్ పైజల్ ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలో సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గద్రెపల్లి శంకర్, అధ్యక్షులుగా మహ్మద్ పైజల్, వడ్లకొండ రమేష్‌గౌడ్, ప్రదాన కార్యదర్శిగా శంగారపు రంగాచారి, సహాయ కార్యదర్శిగా గట్టు లక్ష్మణ్‌గౌడ్, మియాపురం శ్రీనివాస్, సమయ, కోశాధికారిగా పొడిశెట్టి వేణు గోపాల చారి, ముఖ్య సలహదారులుగా దాసరి లక్ష్మయ్య, ఠాకూర్ రమేష్, గుర్రం కిషోర్, శానగొండ ప్రశాంత్, మంచోజు దైవాచారి, ఆర్గనైజర్స్‌గా సిరంగి రవిందర్, రామకృష్ణ, గుంటజు శ్రీనివాస్, పూజార, కార్యదర్శులుగా మదిర రమేష్, శానగొండ ప్రశాంత్‌ను ఏనుకున్నారు.

క్షయ వ్యాధిని గుర్తించి చికిత్స అందించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్‌రావు

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో క్షయ వ్యాధిని అంతమందించలంటే, పిల్లలలో కూడా క్షయ వ్యాధిని గుర్తించి చికిత్స అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. జాతీయ టీబీ నియంత్రణ కార్యక్రమం, టీబి అలర్ట్ ఇండియా, సాతి స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ములుగు లోని రాయల్ ప్లాజాలో బుదవారం ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. గోపాల్‌రావు పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు పాఠశాలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులకు, మొదట క్షయ వ్యాధి లక్షణాలను, వ్యాధి వ్యాప్తిని, వ్యాధి నిర్ధారణ, వ్యాధి చికిత్సపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ములుగు జిల్లాల్లో కూడా పోర్టబుల్ క్షయ వ్యాధి నిర్ధారణ పరికరం అందజేయాలని జిల్లా టీబీ నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ కోరారు. పోర్టబుల్ క్షయ అది నిర్ధారణ పరికరాన్ని ములుగు కు అందజేస్తామని , టీబి అలర్ట్ ఇండియా, సాతి స్వచ్ఛంధ సంస్థలు హామీ ఇచ్చాయి. టీబీ అలర్ట్ ఇండియా స్టేట్ ప్రోగ్రాం స్పెషలిస్ట్ రాజేందర్, పిల్లలలో టీబీ లక్షణాలను చేయు పరీక్షల గురించి, ట్రీట్మెంట్ గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వివరించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, డాక్టర్ శ్రీకాంత్ ములుగు ప్రధాన ఆస్పత్రి పిల్లల వైద్యుల నిపుణరాలు డాక్టర్ ప్రియాంక జిల్లా జనరల్ మెడిసిన్ డాక్టర్. శ్రవణ్, చాతి వైద్య నిపుణులు డాక్టర్. అనిల్ డెమో సంపత్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, టీబీ అలర్ట్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ రాజు, ఎస్టిఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పంచాయతీ కార్యదర్శి దేగల శంకర్

నవ తెలంగాణ-గోవిందరావుపేట

వేసవిలో రైతులు ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి దేగల శంకర్ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బస్టాండ్ ప్రాంగణంలో, జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశానుసారం చలివేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల, ప్రయాణికులు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఎండాకాలం పూర్తయ్యే వరకు పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణలో మంచినీళ్లు , అందుబాటులో ఉంచుతామని అన్నారు. కార్యక్రమంలో, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, అశోక్, శివ, అలెగ్జాండర్, నెమలి నరసయ్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలకు గంట ముందు చేరుకోవాలి

తాసిల్దార్ జె సురేష్ బాబు



నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థులకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు, పరీక్ష సమయానికి గంట ముందు చేరుకోవాలని తాడ్వాయి తాసిల్దార్ జె సురేష్ బాబు అన్నారు. బుధవారం ఈనెల 21 నుండి నిర్వహించ బోయే పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లోని వసతులను, స్థానిక మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు తో కలిసి, పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులకు డిస్క్ బల్లలు, తాగునీటి వసతి, విద్యుత్తు, మరుగుదొడ్ల సదుపాయాలను పరిశీలించారు. స్థానిక తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. చూచి రాతలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

మైనార్టీల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ

ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫ రా, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం లీలా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి శబరిష్ పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం మంత్రి సీతక్క ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, ఆర్డీఓ వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డిపిఆర్ఓ రఫీక్, డిపిఓ దేవ్‌రాజ్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మతస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రములో మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం ములుగు జిల్లా హాస్పటల్ ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో బుధవారం చలి వేంద్రం ఏర్పాటు చేయగా మంత్రి హాజరై ప్రారంభించారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయట తిరగొద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని అన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే సమీప ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ పార్టీ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను నిలిపివేయాలి

గని మేనేజర్లకు ఏఐటీయూసీ వినతి



నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. బుధవారం సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో భూపాలపల్లి ఏరియాలోని అన్ని బొగ్గు బావులలో మేనేజర్లకు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సింగరేణిలో అధికా రులను చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్రైవేట్ ప్రయివేటు చేయడం యాజమాన్య ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డి మాండ్ చేశారు. లేదంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెటికె 1 ఇంక్లైన్‌లో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ సదయ్య, కొమురయ్య, దేవ, కెటికె ఒసి2 లో ఫిట్ సెక్రటరీ కరిముల్లా, చేరాలు, కృష్ణ, నారాయణ,కెటికె 5 ఇంక్లైన్‌లో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, దోర్నాల తిరుపతి, ఫిట్ సెక్రటరీ రాజేందర్, నారాయణమూర్తి, కెటికె 6 ఇంక్లైన్‌లో బ్రాంచ్ నాయకులు నూకల చంద్రమౌళి, ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్, రాజన్న, రాంబాబుకెటికె 8 ఇంక్లైన్ లో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధు గాని విజేందర్, ఫిట్ సెక్రటరీ శంకర్, శ్రీనివాస్, జగత్ రావు,కేటీకే ఓసిత్రీలో ఫిట్ సెక్రటరీ కృష్ణారెడ్డి, మహేందర్, ఏరియా హాస్పిటల్ లో బ్రాంచ్ నాయకులు తాళ్ల పోచం, ఫిట్ సెక్రటరీ రమేష్, సతీష్ ,ఏరియా వర్క్ షాప్,స్టోర్స్ లో టెక్నికల్ ఇంచార్జ్ రవికుమార్, శ్రీనివాస్ లు సేఫ్టీ, మైనింగ్, టెంపుల్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య శాఖలకు నిధులు పెంచాలి



విద్య వైద్య శాఖలకు నిధులు పెంచాలి, ములుగు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు నిధులు కెటాయించాలి, ములుగు మండలం, వెంకటాపురం, వాజేడు మండలాల లో ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి నిధులు కెటాయించాలి. ములుగు నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు కు కోదువలేకుండ అన్ని చెర్వులలోకి దేవాదుల, ఎస్సారెస్పీ ద్వారా నింపాలి.

-జంపాల రవీందర్, సీపీఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి

పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం చంద్ర కిరణ్ కోల్డ్ స్టోరేజ్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త బబ్బుల వెంకటేశ్వర్లు సౌండ్ సిస్టమ్, క్యారం బోర్డులు ఇతర క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా బబ్బుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. పాఠశాలకు, విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బబ్బుల వెంకటేశ్వర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వనజలత ఉపాధ్యాయులు బద్రు నాయక్, ప్రవీణ, రిటైర్డ్ ఎంపీడీవో విద్యాసాగర్ కాంగ్రెస్ పార్టీ కాలనీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి ప్రతినిధులు పల్లెపాటి రమేష్ రెడ్డి, కలకోట వినోద్ పాల్గొన్నారు.



విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఆర్‌డీఎఫ్ రోళ్లకల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు కూస రాజు ఎగ్జామ్స్ పాడ్స్, పెన్నులు, కొండపెల్లి శ్రీనివాస్ విద్యార్థులందరికి చేతి గడియారాలు వితరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాషబోయిన రాములు, అసిస్టెంట్ హెచ్ఎం ఇ. రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ జె. బాలరాజు,ఉపాధ్యాయ బందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని, విద్యార్థులందరికి ఆశీస్సులు, అభినందనలు తెలిపారు.



సభ్యత్వ గుర్తింపును మంజూరు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు సభ్యత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య(న్యూ) (ఏఐఎఫ్‌టీయు) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం మార్కెట్ కార్యాల యంలో చైర్మన్ పాలాయి శ్రీని వాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లా డుతూ కొన్నేండ్ల పని చేస్తున్న హమాలీ కార్మికులకు సభ్యత్వ గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రతి మూడేండ్లకోసారి రెన్యూవల్ చేస్తున్నారని, నూతన సభ్యత్వాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీరికి మార్కెట్ నుంచి సభ్యత్వం ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి రావాల్సిన బట్టలు, తదితర రాయితీలు వర్తించని పరిస్థితి నెలకొందనిఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కొత్త సభ్యత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం పట్టణ అధ్యక్షులు మంద మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు జనార్ధన్, కోశాధికారి బొల్లెన రమేష్, ఇప్ప బాబు, ఎద్దు రాములు, రమేష్, రవీందర్, కుమారస్వామి, రాజు, వెంకన్న, సతీష్, వీరన్న, రాజాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట

ఆర్టీసీ డిపో ఆవరణంలో ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేశారు. బుధవారం డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ మాట్లాడుతూ వేసవిలో డ్రైవర్లు, కండక్టర్‌లు నిత్యం ప్రయా ణికులతో రద్దీగా విధులు చేపడు తున్నారని వారందరికి మధ్యాహ్న సమయంలో ఎండ తాకిడి నుంచి ఉపశమనం చెందడానికి మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ వేసవి కాలం మొత్తంగానూ అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

'సేవ వెల్ఫేర్ సొసైటీ' పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఖిలావరంగల్‌లోని అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దేశాయిపేట జిల్లా పరిషత్ పాఠశాలలలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న సుమారు 110మంది విద్యార్థులకు సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ మండల పరిశరాములు మాట్లా డుతూ విద్యార్థి దశనుండే చదు వులపై దృష్టి సాధించి జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యస నాలకు లోను కాకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన సేవా వెల్ఫేర్ సొసైటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సేవా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిత ఉషా భాస్కర్ ఉపాధ్యక్షుడు గండి ఆనందం కోశాధికారి దూలం సందీప్ కమిటీ సభ్యులు విజయ్ కళ్యాణ్ స్వర్ణ రతి యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు పాలడుగుల సురేందర్. దేశాయిపేట పాఠశాల హెచ్ఎం చక్రపాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

ఎంపీడీవో మాలోత్ శంకర్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయంగా తగిన జాగ్రత్తలు, మెలకువలు తీసుకోవాలని ఎంపీడీవో శంకర్‌నాయక్ సూ చించారు. మండల ప్రజాపరిషత్ కార్యా లయ సమావేశ మందిరంలో బుధ వారం మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచా యతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసి స్టెంట్‌లతో తాగునీరు, ఉపాధి హామీ పనులు, నర్సరీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, స్మశాన వాటికలలో నీటి వసతి, విద్యుత్ సదుపాయం కల్పించాలని సూచించారు. పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను నెలాఖరులోగా పూరి చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ ప్రశాంత్ కుమార్, వెటర్నరీ డాక్టర్లు రాజు రాజేష్, మిషన్ భగీరథ,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.





రాత్రి వేళలో కేనాలి గేట్లు ధ్వంసం

కాలువ గేట్లను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

గత పది రోజుల నుంచి రాత్రి వేళలో సాగునీటి కోసం గుర్తుతెలియని వ్యక్తులు గేట్లను ధ్వంసం చేసి నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నారని రైతుల దృష్టికి రావడంతో అధికారులు స్పందించి గేట్లను పరిశీలించారు. ఎస్ ఆర్ ఎస్ పి అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్సారెస్పీ కాల్వ గేట్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో గేట్లు ధ్వంసం చేస్తూ గేట్లను ఇప్పుతున్నారని తెలవడంతో బుధవారం లేబర్తి వద్ద అధికారులు గేట్లను పరిశీలించారు. ఎస్సారెస్పీ అధికారుల దృష్టికి రావడంతో పోలీసు అధికారులతో గేట్లను సందర్శించారు. వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి డిబియం 54 వద్ద గేట్లను ధ్వంసం చేసి నీటి చర్యానికి పాల్పడుతుండడంతో ఎస్ ఆర్ఎస్‌పి బాలదాసు దృష్టికి రావడంతో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు ఎస్సై చందర్ పలువురు కలిసి పరిశీలించారు. (డీసీ తండా నుండి అన్నారం షరీఫ్‌కు సాగు జలాలు అందించే కాలువ) గుర్తుతెలియని అగంతకులు రాత్రి సమయంలో ధ్వంసం చేసి నీటి చౌర్యానికి పాల్పడుతున్నట్లు ఏఈ బాల దాసు పోలీసులకు తెలిపారు. ఎస్సారెస్పీ అధికారులు, సిబ్బంది రాత్రి వేళలో సైతం గేట్ల వద్ద కాపలా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడానికి వ్యక్తులు రాత్రి వేళలో తిరుగుతున్నారని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం (ఎస్సారెస్పీ కాల్వకు గండ్లు, గేట్ల తొలగింపు), నీటి చౌర్యానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పర్మినెంట్ ఇంటి నెంబర్ ఇవ్వాలి

-సీపీఐ(ఎం)కాశిబుగ్గ కార్యదర్శి మహమ్మద్ బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 12వ డివిజన్ పరిధిలోని నందూరి ప్రసాద్‌రావునగర్ (ఎన్‌పిఆర్ నగర్)లో గుడిసెవాసులకు పర్మినెంట్ ఇంటి నెంబర్ ఇవ్వాలని సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మొహమ్మద్ బషీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం)కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ పార్టీ నాయకులు మెరుగు వీరస్వామి, అడ్డూరి బ్రహ్మం, ఉమాదేవి, మార్కండేయ, రాము తదితరులు ఎన్‌పిఆర్‌నగర్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ ఎన్.పి.ఆర్ నగర్‌లో గత 15ఏండ్లుగా 450 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాయని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వారికి ఇప్పటి వరకు ఇంటి పట్టాలు గానీ పర్మినెంట్ ఇంటి నెంబర్ గాని కేటాయించలేదని, సిసి రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు ఏర్పాటు చేయలేదన్నారు. మున్సిపల్ అధికారులు హౌస్ హోల్డర్ నెంబర్ ఇచ్చి ఇంటి పన్ను, నల్ల, చెత్త పన్నులు వసూలు చేస్తున్నారు కానీ పర్మినెంట్ నంబర్ మాత్రం ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా పర్మి నెంట్ (ఓనర్ షిప్) నెంబర్స్ ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో గుడిసె వాసులు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

నవతెలంగాణ -నర్సంపేట

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. బుధవారం పట్టణంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలపై ఇంటింటా సర్వే చేపట్టారు. వివిధ వార్డుల్లో ప్రజలు సమస్యలను ఏకరువు పెట్టారు. కొత్త పెన్షన్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ అమలుపై సర్వే చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి మాట్లాడుతూ వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులకు రూ.4వేలు ఇస్తామని ప్రకటించి ఏడాదైనా ఇవ్వడం లేదన్నారు. అర్హులైన పెన్షన్‌దారులంతా ప్రభుత్వం కొత్తగా పెంచి ఇస్తానన్న పెన్షన్లు వస్తాయని ఆశతో ఎదురు చూస్తున్నారనన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ సర్వే కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి జగన్నాథం కార్తీక్, గణిపాక విలియం కేరి, గణిపాక ఇంద్ర, పైస గణేష్, కానుగంటి మల్లేష్, లక్క రాజు, ఐటీపాముల వెంకన్న, రవి, మహేందర్ రాజు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో గల సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని భూపోరాట కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం తహసిల్దార్ రాజేష్‌కు, మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మంద ప్రకాష్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రభుత్వ భూమిలో గతంలో ఉండడానికి ఇంటి స్థలం లేక దళితులు గుడిసెలు వేసుకుంటే అక్రమంగా గుడిసెలు వేశారని 22 మందిపై కేసులు బనాయించిన జైలుకు పంపించారని తెలిపారు. ఇదే భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. పేదోడికో న్యాయం పెద్దోడికో మరో న్యాయమా అంటూ వాపోయాడు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులకు, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చి 121 ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని అధికారులను కలుస్తున్న దళిత నాయకులపై అధికార పార్టీ నాయకుడు భానోతు లక్ష్మణ్ నాయక్ పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. అధికార కాంగ్రెస్ నాయకుడు బానోతు లక్ష్మణ్ నాయక్ దగ్గరుండి అక్రమ నిర్మాణాలను చేయించడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. దళిత నాయకులను ఎస్ఐ బెదిరిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆయన అక్కడికి పోతే తప్పేంటి అంటూ సమర్థించడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. తక్షణమే ఆ నిర్మాణాలను నిలుపుదల చేసి సదరు ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి సదానందం, తడుగుల విజయ్,వేల్పుగొండ రాజు, ఆగరాపు స్వామి, బాణాల శీను, గణిపాక రవితేజ,మంద ప్రభాకర్,బాణాల రమేష్, గాదె ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ విలువలతో ఉజ్వల భవిష్యత్తు

నవతెలంగాణ-నెక్కొండ

పదో తరగతి విద్యార్థులు ఉత్తమ విలువలను పాటిస్తూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అప్పలరావుపేట హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కొండపర్తి రవీందర్ కోరారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం చేపట్టారు. పదో తరగతి పరీక్షలకు హాజర వుతున్న విద్యార్థులకు పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు క్లాస్ టీచర్ మిట్టపల్లి గీత ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ అధ్య క్షతన ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వ హించారు. సమావేశంలో హెడ్మాస్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ దశలో ప్రలోభాలకు గురి కాకుండా తమ భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు నిర్దిష్ట లక్షణాలను నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. పరీక్షల విభాగం ఇంచార్జ్ బూరుగుపల్లి శ్రవణ కుమార్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌరపు యాకయ్య, కంపా భూలక్ష్మి, సాంబారి వెంకట్రాజం,మాటేటి దయాకర్, తేజావత్ రమేష్, తంగేళ్లపల్లి రవీంద్రనాథ్ తదితరులున్నారు.



వేసవిలో 'మామిడి' సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

ఉద్యాన వనశాఖ మండల ఇంచార్జీ అధికారి తరుణ్

నవతెలంగాణ-పర్వతగిరి

వేసవిలో మామిడి తోటల పెంపకం, సంరక్షణ కోసం రైతులు (యాజమాన్యం) తగిన జాగ్రత్తలు, మెలకువలు తీసుకోవాలని హార్టీకల్చర్ పర్వతగిరి మండల ఇంచార్జీ అధికారి తరుణ్ సూచించారు. సరైన నీటి సరఫరా వుండాలని, బిందు సేద్యం కీలకమన్నారు. మార్చి నెల అంటే ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న సమయంలో మామిడి చెట్లకు నీరు చాలా అవసరమని, లేకుంటే కాయలు రాలి పోతాయి, దిగుబడి తగ్గుతుందన్నారు. పోషకాలు, పండ్ల పెరుగుదలకు యూరియా, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్, ప్రతి చెట్టుకు వేయాలన్నారు.





పురుగుమందుల నిర్వహణ : త్రిప్స్, మామిడి కాయ తొలుచు పురుగు నివారణకు ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి 2మి.లీ కలిపి పిచికారీ చేయడం ద్వారా వీటిని నియంత్రించవచ్చన్నారు. ఫిప్రోనిల్ 80 డబ్ల్యు జి (40 గ్రాములు), నాటివో (80 గ్రాములు), ఆర్థో-సాలిసిలిక్ ఆమ్లం (500 మి.లీ) 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆర్థో-సాలిసిలిక్ ఆమ్లం ఇది చెట్టు సహజ రోగనిరోధక శక్తిని పెంచుతుందని, ఇది పురుగుల, తెగుళ్ల నుండి చెట్టును రక్షిస్తుందని తెలిపారు. పండ్లు రాలకుండా నివారణకు మట్టిలో తగినంత తేమ ఉండేలా చూసుకోవాలని, 10ఏండ్లకు పైబడిన చెట్లకు యూరియా, పొటాష్ ఎరువులు వేయాలని సూచించారు.

ఎంజీఎం దయనీయస్థితిపై ధర్నా

ఆస్పత్రిలో సమస్యల పరిష్కారంలో విఫలం

జిల్లా నుంచి ఇద్దరు మంత్రులున్నా పేదలకు ఒరింగేమీలేదు

సురేఖమ్మా.. గడీ దాటిరా..

ఎంజీఎం గోస పట్టదా..

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో 'వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం' పేరుతోబీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో కనీసం వీల్‌చైర్లు, స్ట్రెచర్లు, బెడ్స్, ఆక్సిజన్, 2డీ, ఈసీజీ లాంటి మౌలిక వసతులు లేవని ఆరోపించారు. వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నా ఏం లాభం అంటూ మంత్రుల తీరుపై మండిపడ్డారు. సీఎం వద్దకు వెళ్లి పేదల ఆస్పత్రి అయిన ఎంజీఎం దుస్థితి వివరించ లేని దద్దమ్మలు అంటూ ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన సురేఖ ఒక్కరోజైనా ఆస్పత్రి గురించి ఆలోచించిన పాపాన పోలేదని తీవ్రంగా విమర్శించారు. వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధాని చేస్తానని ఊకదంపుడు ప్రచారం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఉత్తర తెలంగాణకే పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంలో సమస్యలు తాండవిస్తున్నా జిల్లా నుంచి మంత్రిగా కొనసాగుతున్న సురేఖ ఒక్కసారైనా ఆస్పత్రిని విజిట్ చేసిన పాపానపోలేదని, సురేఖమ్మా.. గడీ దాటిరా..ఎంజీఎం గోస పట్టదా అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో మాజీ శాసనస భ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తి నేని ధర్మారావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కుంభంపాటి పుల్లా రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



25న పర్వతగిరి తై బజార్ వేలం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 25న తై బజార్ వేలం నిర్వహించ నున్నట్లు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ ఎం. శంకర్ నాయక్, స్థానిక పంచాయతీ కార్యదర్శి సాల్లూరి రఘు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2025-2026 నకు గాను పశువులు,మేకలు రహదారి పన్నులు వసూలు చేయు అధికారం కోసం 1ఏప్రిల్ 2025 నుంచి 31మార్చి2026 వరకు వేలం పాట నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

జెడ్పీ ఎస్ఎస్‌లో విజయోస్తు కార్యక్రమం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయోస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పాక రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాన వక్తగా ఆ పాఠశాలలో చదువుకొని ఎథికల్ కెరీర్ గైడెన్స్ సంస్థకు చైర్మన్ అయిన గూడెల్లి శివప్రసాద్ హాజరై మాట్లాడారు. సమాజంలో విద్యార్థుల పాత్ర, తల్లిదండ్రుల బాధ్యత గురించి వివరించారు. విద్యార్థులు అనవసర విషయాల పట్ల ఆసక్తి తగ్గించి తన భవిష్యత్తు కెరీర్ గురించి కష్టపడాలని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడుల పట్ల సానుకూల ప్రభావం పడుతుందని తద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, మనోహర్,పరుశు రాములు, డాక్టర్ ఎం భాస్కర్, శాంతికిరణ్, రాధాకష్ణ కుమారి, రజిత, తిరుమల, రేఖ, డి రవి కుమార్ ఎస్ రవీందర్ బి తిరుపతి,డాక్టర్ ఎం రాజలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల వసంతరావు మరణించగా ఆయన దశదిన కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మగాని శేఖర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపిడిఓ రామ్మోహన్ రావు, కల్లెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదులకోల రమేష్, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ రమేష్,యాకయ్య, రాణా ప్రతాప్,నీలం శ్రీనివాస్, ఆకారపు రాములు, ప్రసాద్, బాల్నే ఎర్రప్ప, రాజు, యుగెందర్‌రావు, ముంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌పై ఆరోపణలు మానుకోవాలి

- కాంగ్రెస్ నాయకులు అభిలాష్, సుధాకర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గత 27ఏండ్లుగా నిబద్ధతగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్న పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలని 14వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సౌరం అభిలాష్, కొగిల సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయంగా మహేష్ ఎదుగుదల చూసి ఓర్వలేకే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్టీఆర్ నగర్లో ఇటీవల కొంతమంది మహిళలు మహేష్ పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- ఏఐఎస్బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం రూ.23,108 కోట్ల నిధులు (7.57శాతం) మాత్రమే కేటాయించడం విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఏఐఎస్బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ఆరోపించారు. విద్యా రంగనికి రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని గతంలో అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ పట్టించుకోకుండా గత ప్రభుత్వాల మాదిరిగానే తక్కువ నిధులు కేటాయించిందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన వేలకోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని నవీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవం

- హాజరుకానున్న మంత్రి కొండ సురేఖ తదితరులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ముసలమ్మకుంటలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మామిడిపండ్ల మార్కెట్‌ను నేడు (గురువారం) ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి గుగులోతు రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్యతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఎంఈఓకు 'పిఆర్టియు' సన్మానం

నవతెలంగాణ-నల్లబెల్లి

నల్లబెల్లి ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం అనురాధను పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పిఆర్టియు మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత రాజేందర్ శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పురం బద్రీనాథ్, కె వెంకట రామ నరసయ్య, లడే రవీందర్, జిల్లా కార్యదర్శి శనిగరం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బంది రాజేశ్వరి, కంప్యూటర్ ఆపరేటర్ గుండాల విజయ్, సంధ్య, వైనాల రవి, రాజేందర్, రాంబాబు, పాల్గొన్నారు.

వ్యవసాయ కుటుంబంలో ఆణిముత్యం

ఎక్స్టెంక్షన్ ఆఫీసర్ గ్రేడ్ వన్ ఉద్యోగం సాధించిన మౌనిక

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన ఉడుత రాజన్న-రమ దంపతుల కుమార్తె ఎక్స్టెంక్షన్ ఆఫీసర్ (సూపర్వైజర్) గ్రేడ్ వన్ ఉద్యోగం సాధించిన వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆణిముత్యం ఉడుత మౌనిక. పదో తరగతి మండల కేంద్రంలోని ఎస్‌విఎన్ హై స్కూల్, ఇంటర్మీడియట్ శ్రీ వేద జూనియర్ కాలేజ్ హనుమకొండ, బీఎస్సీ హానర్స్ కమ్యూనిటీ సైన్స్ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో పూర్తిచేసి ఉద్యోగం సంపాదించాలని సంకల్పంతో అహర్నిశలు కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాన్ని పొందడంతో తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. భద్రాద్రి జోన్ (4) లో 9వ ర్యాంకు, స్టేట్ 94వ ర్యాంకు సాధించి ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం సాధించిందని సంతోషంగా ఉందని మౌనిక అన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మహబూబాబాద్
గురువారం మార్చి 20, 2025
www.navatelangana.com

రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల వివరాలు ఏరోజుకారోజు ఆన్లైన్లో నమోదు చేయాలి అని డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మురళీధర్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు అందరికీ ఈ హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో రోజువారి ఓపి పేషెంట్స్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, పేషెంట్స్ యొక్క ఆరోగ్య వివరాలను వైద్యాధికారు పరిశీలించిన వివరాలను నమోదు చేస్తూ, ల్యాబ్ వివరాలనుతో పాటు మందుల వివరాలను కూడా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, డిపి ఓ నీలోహన, డిడిఎం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



21న హమాలీల మహాధర్నా

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 21న హైదరాబాదులో జరిగే అసంఘటిత రంగ కార్మికుల మహాధర్నాలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వేజేళ్ళ సైదులు రావు భవనంలో జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరములుగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు, సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, అంగిరేకుల నాగేశ్వరరావు, వెన్ను మోహన్, పురుషోత్తం, పెంటయ్య, అప్పయ్య లక్ష్మీపతి, రాము, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పది పరీక్షలకు సర్వం సిద్ధం

- మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య

నవతెలంగాణ తొర్రూరు

ఈనెల 21 నుండి ఏప్రిల్ 3 వరకు జరుగు పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్,మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య తెలిపారు. తొర్రూరు మండలంలో 23 హై స్కూల్స్ ఉన్నాయని వీటిలో 9 జెడ్పిహెచ్ఎస్, 4 రెసిడెన్షియల్, 10 ప్రైవేటు హైస్కూల్సు ఉన్నాయన్నారు. వీటిలో మొత్తం ఒక వెయ్యి 61 మంది విద్యార్థులు ఉండగా 531 మంది బాలికలు, 530 మంది బాలురు 10 పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. తొర్రూరు మండలంలో ఐదు సెంటర్లు ఏర్పాటు చేశామని వీటిలో తొర్రూరు హై స్కూల్లో 14 మంది ఇన్విజిలేటర్లు, అమపురం హైస్కూల్లో 9 మంది ఇన్విజిలేటర్లు, మాటేడు హైస్కూల్లో 9మంది, చర్లపాలెం హైస్కూల్లో 12 మంది, సెంట్ పాల్స్ హై స్కూల్ లో 15 మంది ఇన్విజిలేటర్లు ఉండగా ప్రతి సెంటర్లో ఒక చీఫ్ సూపర్డెంట్, ఒక డిపార్టెంటల్ అధికారి, ఒక సిట్టింగ్ స్క్వాడ్ ఉంటారని తెలిపారు. సెంటర్లలో అన్ని వసతులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



మూడవ రోజుకు చేరిన సమ్మె

నవతెలంగాణ-గార్ల

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ లలో డైలీ వేజ్ కార్మికులకు గొడ్డలి పెట్టు గా మారిన జీవో నెం.64ను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో డైలీ వేజ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్ డైలీ వేజ్, ఓట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర పిలుపు మేరకు చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపి శ్రీనివాస్ మాట్లాడారు.గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెం.64 వలన డైలీ వేజ్ కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారని, వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం ఈ జీవో వలన వేతనాలు తగ్గించడం ద్వారా గత 30 సంవత్సరాలు గా పని చేస్తున్న కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల కు అనుగుణంగా వేతనాలు పెంచాలనీ డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సమ్మెలో బి.వీరన్న,ఈ.సత్యం, నరసింహారావు,శోభారాణి, లక్ష్మి,సూరమ్మ, తిరుపతమ్మ,నవీన్, రమణ తదితరులు ఉన్నారు.

అంకెల గారడీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క

- తొర్రూరు మాజీ జడ్పీటిసి మంగళపెల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

2025-26 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో బడుగులకు సామాన్యులకు, దళితులకు ,ఆదివాసి గిరిజనులకు ,మహిళలకు మరియు నిరుద్యోగ యువతకు ఆశించిన రీతిలో సంక్షేమ పథకాలకు రాయితీల గురించి పేర్కొనలేదని ఇది పూర్తిగా అంకెల గారడీ బడ్జెట్ అని తొర్రూరు మండల మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం బడ్జెట్‌పై ఆయన స్పందించారు. ఈ బడ్జెట్ పూర్తిగా సంక్షేమ వ్యవసాయ రంగాన్ని, సాంకేతిక విద్యా వైద్య రంగాన్ని విస్మరించింది , గత సంవత్సరం బడ్జెట్లో కేటాయించిన విధంగా ఖర్చు పెట్టకుండా

పేదలకు అన్యాయం చేసిందనీ, స్కిల్ డెవలప్మెంట్ గాని ఇతర వత్తిని నైపుణ్యత కార్యక్రమాల్ని అభివద్ధి పరుస్తామని గొప్పలు చెప్పుతున్న నాయకులు ప్రభుత్వం బడ్జెట్లో ఆశాజనకమైన కేటాయింపులు చేయడం దురదష్టకరం అని అన్నారు. కుల వృత్తులపై ఆధారపడిన దళితులు, గొల్ల కురుమలు, ముదిరాజులు గంగ పుత్రులు, గౌడ కార్మికులకు, చేనేత వత్తిదారులకు, బీడీ కార్మికులకు అనేకమందికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందని అన్నారు. అమలు చేయుటకు నిర్దిష్టమైన కేటాయింపులు లేవని పేపర్ మీద మాత్రమే కనబడతాయని ఇది పూర్తిగా పేదలను విస్మరించిన బడ్జెట్‌గా బీఆర్ఎస్ చూస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చిన్న, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేయుటకు కావలసిన బడ్జెట్ అసంపూర్తిగా ఉన్నదని ఆయన రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులపై వ్యాఖ్యానించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం పెనుగొండ జడ్పీ హైస్కూల్లో బుధవారం కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ రూ.5వేలతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పరీక్షా సామాగ్రిని పదో తరగతి విద్యార్థులకు ఎంఈఓ కాలేరు యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అందించే సహకారాన్ని పదో తరగతి విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత ఫలితాలను సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని అన్నారు. ఈ



సందర్భంగా పదో తరగతి లో 10/10 జీపిఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ఇవ్వనున్నట్లు లయన్స్ క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, పాస్ట్ జెడ్పీ యర్నం శ్రీరాములు, క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు చింతా కరుణాకర్, మారం సమ్మిరెడ్డి, ఇన్ చార్జీ హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణ పంపిణీ లక్ష్యాలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కషి చేయాలని కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో క్రాఫ్ లోన్స్ 69.50 శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 107.44 శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 109.48 శాతం లక్ష్యాలను పూర్తి చేశారన్నారు.

పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండి పోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను అర్హత కలిగిన రైస్ మిల్లర్లకు వెంటదివెంట బ్యాంకు గ్యారంటీలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర



పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు.ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్.డీ.ఓ సాయి చరణ్ రెడ్డి, డీఆర్డీఓ మధుసూదన రాజు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సత్యనారాయణమూర్తి, నాబార్డు ఏజీఎం చంద్రశేఖ, డిప విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డి హెచ్ ఓ మరి యాన్న, మెప్మా పీడీ విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణరెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపల్ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షతన 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం మరిపెడ హైస్కూల్లో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికే స్పెషల్ టెస్టులు, గ్రాండ్ టెస్ట్, ఓఎంఆర్ విధానంలో ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా రాసి ఉన్నారని, ఈ అనుభవంతో ఫైనల్ ఎగ్జామ్స్ కూడా బాగా రాసి 100శాతం ఉత్తీర్ణులవుతారని అన్నారు. పరీక్షలలో విద్యార్థులు సమయ పాలన పాటించాలని కోరారు. పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు, పాఠ శాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశానికి శాంతినికేతన్ పాఠశాల అధిపతి రేపాల యాదయ్య, మరిపెడ మాజీ ఉపాధ్యాయులు మరిపెడ పాఠశాలకు 7000 రూపాయల ఖరీదైన 10 కుర్చీలను బహుకరించారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు ఏ కళాశాలలో చదివితే ఆ కళాశాలకు సంబంధించిన యూనిఫామ్ అందజేస్తానని ప్రకటించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వారి దాతత్వాన్ని ప్రశంసించి, శాలువాతో సత్కరించి, కతజ్ఞతలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే విద్యార్థులకు హాల్ టికెట్ ఎగ్జామినేషన్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బందం జనార్ధనా చారి, దేవుల శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్ , స్వప్న, శౌరి ,రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు సారయ్య, సురేష్, జహెదా, బాబురావు, అనిత రాజకుమారి, సుధ, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్ లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్స్, గ్లాసుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండలం రామాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా హనుమంతు ఉప్పలపాడు పాఠశాలలో 60 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి రూ.10,000విలువైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులు తమ మాతమూర్తి కీర్తిశేషులు కొండా ముత్తమ్మ జ్ఞాపకార్థం అందజేశారు. కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాసులు, కత్తి రమేష్ లు పాఠశాలలోని 9, 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. వీరితో పాటు బాణోత్ థావు, గోప్ప శ్రీనివాస్ లు పదవ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ..దళిత గిరిజన బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు చదువుతున్న ఉప్పలపాడు పాఠశాలను ఎంచుకొని వారిని ప్రోత్సహించి మెరుగైన ఫలితాలు సాధించడానికి తమ దాతత్వం ప్రకటించి



వితరణ చేసిన వారిని శాలువాలతో సత్కరించి అభినందించి, కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 9 వ తరగతి విద్యార్థులు 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమిరే ఉప్పలయ్య, ఎస్ శ్రీనివాసాచారి, గాడిపల్లి శ్రీను, జీ. రత్న, షేక్ అలీ, గణపురం శ్రీనివాస్, జి. జ్యోతి, సిఆర్పి బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో బుధవారం కాశిబుగ్గ జంక్షన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరై మాట్లాడుతూ దేశ చరిత్రలో బీసీ కులగనన చేపట్టి,ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష్‌శ్రీమన్, మాజీ కార్పొరేటర్లు ధూపం సంపత్, జన్ను అహరోన్, దామెర సర్వేశం నాయకులు డిఎస్ మూర్తి, జన్ను రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కురివి పరమేష్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటాల రాజు, కరాటే ప్రభాకర్, వేణు, అనిల్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం చేయడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వెలుబుచ్చారు. పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, బ్లాక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతి, కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, తక్కెళ్లపెల్లి ఉమాదేవి, ఓర్సు అంజలి, బాణాల ప్రసన్న, షేక్ ఖాజాబి, వేల్పులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : అసెంబ్లీ సమావేశాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు మండల వెంకన్న, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దబ్బెట నరసయ్య, టౌన్ అధ్యక్షుడు రామచందర్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రతన్‌రావు, రాఘవులు, వంగ సాయికృష్ణ, కొమ్ము రమేష్, పోకల శంకర్, జిల్లా



కనకయ్య, ఎండీ సర్వర్, ఎస్‌కే మొహమ్మద్‌అలీ, అక్బర్‌పాషా పాల్గొన్నారు.

వర్ధన్నపేట : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వర్షం వ్యక్తం చేస్తూ నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వర్ధన్నపేట మండలం, ల్యాబర్తి రెడ్డిపాలెం, గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగిరి ప్రీతం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ల రవి మాట్లాడారు.కార్యక్రమంలో ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్, జిల్లా నాయకులు పోశాల వెంకన్నగౌడ్, సంకినేని దేవేందర్‌రావు, గుంటి కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం, నాయకులు పాల్గొన్నారు.

నెక్కొండ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని, బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ పై చట్టబద్ధత కల్పిస్తూ శాసనసభ ఆమోదం తెలిపిందని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఆమోదం, 42 శాతం బీసీ రిజర్వేషన్లు పై హర్షం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను ప్రకాష్, మాదాటి శ్రీనివాస్, ఎడ్ల వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సముద్రాల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదంతో సంబరాలు

మందకష్ణ మాదిగకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-మరిపెడ

ఎస్సీ వర్గీకరణకు బిల్లు ఆమోదం తెలుపుతూ అసెంబ్లీ ఏకైకంగా తీర్మానం చేయడంతో ఎమ్మార్పీఎస్ మాదిగ ఉపకులాల చెందిన వారు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం ఈ మేరకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భాషీపంగు సోమన్న, పట్టణ అధ్యక్షుడు భాష్పంగి వీరబాబు,మండల అధ్యక్షుడు అయినాల వెంకన్న ఆధ్వర్యంలో మంద కష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కష్ణ మాదిగ పోరాటానికి కతజ్ఞతగా ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఇరుగు రవి, ఎంఎస్పి డోర్నకల్ అధ్యక్షుడు జినక స్వామి,ఎమ్మార్పీఎస్ మరిపెడ మండల అధ్యక్షులుఐనాల వెంకన్న,మరిపెడ మున్సిపాలిటీ అధ్యక్షులు భాషిపంగా వీరబాబు,మున్సిపాలిటీ కోశాధికారి ఏడెల్లి వెంకటేష్, మండల అధికార ప్రతినిధి మాతంగి వినయ్,మున్సిపాలిటీ సహా కోశాధికారి భాషీపంగు విజయ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భాషిపంగు సోమన్న, వంగూరి బాబు, మంద వెంకన్న, ఏడెల్లి పరశురాములు, గోల్కొండ వెంకన్న, భాషీపంగు కష్ణ, దూడపాక శ్రీకాంత్, భాషిపంగు రంజిత్, భాషిపంగు నాగరాజు,తప్పట సైదులు, బొజ్జ విజయ్, కోడూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

-బిల్లు ఆమోదంపై కెవిపిఎస్ హర్షం : జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదం తెలపడం పట్ల కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ హర్షం వ్యక్తం చేసింది. బుధవారం ఆ సంఘానికి చెందిన జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ.. బీసీలకు స్థానిక సంస్థల ల్లో విద్య ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ అట్లాగే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం దాన్ని స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బిల్లును దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ ప్రక్రియ ఎక్కడ కనిపించలేదని ఇప్పటికైనా బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

- మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్

నవతెలంగాణ-తొర్రూరు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడం రాజ్యాంగానికి విరుద్ధమని మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ తో కలిసి యశోద భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కాకుండా దళితుల రిజర్వేషన్లు పెంచే దిశగా కషి చేయాలని కోరారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దళిత జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా మనువాదుల మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హెచ్చరించారు.దళిత జాతి రిజర్వేషన్లను పెంచేందుకు జాతీయ మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని,దళిత జాతి బిడ్డలందరు పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి దళితుల సంఖ్యను తక్కువ చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్ను తున్నారని,తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు.దళితుల మధ్య చిచ్చు పెట్టడంలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టారని దుయ్య బట్టారు. మాలలంతా ఒక్కటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, యువజన నాయకులు యనమల రాకేష్, మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, పట్టణ అధ్యక్షులు గార అనిల్ , ధర్మయ్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం

నవతెలంగాణ-బయ్యారం

మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధా ఆదేశానుసారం బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కొండపల్లి లక్ష్మీ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ తరపున పాలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, టౌన్ ప్రెసిడెంట్ కళావతి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కామారెడ్డిలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారత దేశంలో ఉన్న రాష్ట్రాల్లో బీసీ కులగణ చేసి బీసీలకు 41 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీ బిడ్డలకు న్యాయం చేకూర్చి మాట నిలబెట్టుకున్నందుకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, టౌన్ ప్రెసిడెంట్ రాజమ్మ, జిల్లా సెక్రెటరీ సరస్వతి, మండల కాంగ్రెస్ నాయకురాలు నందిపాటి భవాని, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన నాయిని శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మెన్ నందగిరి రజినికాంత్ ప్రకటించి, నియామక పత్రం అందజేయడం జరిగిందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..ఆయన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. మలిదశ ఉద్యమములో ముఖ్యంగా 2007 నుండి 2014 వరకు జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం అలుపెరగని



పోరాటం చేసినట్లు పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని, ఉద్యమ కారుల పక్షాన ఎలాంటి పిలుపు ఇచ్చినా ముందు వరుసలో ఉండి ఎలాంటి పోరాటానికైనా సిద్దంగా ఉంటానని తెలియజేశారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వంట పాత్రల మంజూరి

- మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య

నవతెలంగాణ తొర్రూరు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వంట పాత్రలను ప్రభుత్వం మంజూరీ చేసింది.తొరూరు మండలంలోని 38 పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం వంట పాత్రలను మంజూరీ చేసిందని మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య తెలిపారు. జిల్లాలోని 557 స్కూల్ లకు 70 లక్షల 95 వేల వ్యయంతో వంట పాత్రలు మంజూరి అయినాయి. జిల్లా కలెక్టర్ వీటిని టెండర్ల ద్వారా నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని 38 పాఠశాలలకు వంట పాత్రలు స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్యను బట్టి వంట పాత్రలో మంజూరి అయినట్టు తెలిపారు.

నవతెలంగాణ
9
జనగామ
గురువారం | మార్చి 20, 2025 | www.navatelangana.com

విద్యారంగ అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నేడు రెండవ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కూడా నెరవేర్చలేకపోయిందని, విద్యారంగానికి కేవలం 7.57శాతం నిధులు మాత్రమే కేటాయించి విద్యార్థులకు ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించిందని పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశం బి.బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు అజయ్, కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు టి. అనూష, గణేష్, యాదగిరి, సహాయ కార్యదర్శులు శ్రీజ, మల్లేష్, శేఖర్, సాధన, నాయకులు లోకేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ శాసన సభ శాసన మండలిలో బి సి బిల్లు ఆమోదం పొందిన సందర్బంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ బి సి లకు విద్య ఉద్యోగాల్లో స్థానిక సంస్థ ఎన్నికలలో బి సి రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ శాసన సభ శాసన మండలిలో ఆమోదం పొందడం చారిత్రాత్మ కమంటూ హర్షం వ్యక్తం చేస్తూ బి సి బిల్లు ఆమోదం కొరకు ప్రత్యేకంగా చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు ఇదే సమయములో బి సి బిల్లు ఆమోదముకు బేషరతు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీ నేతలకు తెలంగాణ గంగపుత్ర సంఘం బిసి కుల సంఘాల తరుపున ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలుపుతూ బిసి బిల్లు తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పై అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరులో ని జెడ్పిహెచ్ఎస్‌లో ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జిరాజన్న ఆధ్వర్యంలో విద్యార్థులు ఆ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఆత్మీయ వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా హెచ్ఎం జి,రాజన్న, ఉపాధ్యాయ బందం, 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ ఈనెల 21 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలో అందరూ అత్యున్నతమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, ఐఈఆర్పి స్నేహలత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎన్‌జిఓస్ మెడికల్ హెల్త్ ఫోరం నూతన కమిటీ

నవతెలంగాణ-సుబేదారి

బుధవారం హన్మకొండ జిల్లా లో మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ ఫోరమ్ హన్మకొండ జిల్లా సర్వసభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నిక హన్మకొండ జిల్లా టిఎన్జీఓస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం మెడికల్ హేల్త్ ఫోరమ్ హన్మకొండ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మెడికల్, హెల్త్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలు కిరణ్ రెడ్డి ,సత్యనారాయణరెడ్డి ని నూతన కమిటీని హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన మెడికల్ ఫోరం బాధ్యులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, కేంద్ర కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్, కార్యదర్శి బైరి సోమయ్య, ,కోశాధికారి పనికేల రాజేష్, ,హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ కత్తి రమేష్ ,ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు , కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు మొయిజ్ ,లక్ష్మీ ప్రసాద్ ,రాష్ట్ర మెడికల్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శిలు కిరణ్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి, జిల్లా మెడికల్ ఫోరమ్ భగవాన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,రాజేష్ ఖన్నా, గౌతమ్, రామస్వామి,మహబూబ్, ఫోరమ్ బాధ్యులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు తూట్లు

- తాగునీటి, టాయిలెట్ లు ఏర్పాటు చేయని నిర్వాహకులు
- అలంకార ప్రాయంగా గాలి నింపే యంత్రాలు





నవతెలంగాణ-ఆత్మకూరు

రోజురోజుకు ప్రజా జీవితంలో ద్విచక్ర, ఇతర వాహనాలు మమేకమైనాయి. వాహనం లేనిది కాలు బయట పెట్టలేని పరిస్థితులు ప్రజలు ఉన్నారు. ప్రతి ఒక్కరికి ద్విచక్ర, ఇతర వాహనాలు ఉండటం సర్వ సాధారణమైనది. అలాగే వాహనదారులు నిత్యం ఇంధనం కోసం పెట్రోల్ బంకు లకు వెళ్తుంటారు. ఈ క్రమంలో వాహనదారులకు బంకుల యాజమాన్యాలు తాగునీటి ,మరుగుదొడ్ల వసతులతో పాటు, గాలినింపి యంత్రం, ప్రథమ చికిత్స పెట్టెలు మొదలగు సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ప్రభుత్వ నిబంధన తెలుపుతున్నాయి. ఇందుకోసం వినే వినియోగదారుల నుంచి ప్రతి లీటర్ పై కొంత రుసుము వసూలు చేస్తారు. కానీ బంకుల్లో గాలి నింపే యంత్రాలు అలంకార ప్రాయంగా మారాయి ,టాయిలెట్స్ అధ్వాన్నంగా ఉన్నాయి. త్రాగునీటి వసతి అందుబాటులో ఉండటం లేదు. అవేవీ పట్టినట్లు గా ప్రభుత్వ నిబంధనలకు గాలికి వదిలేసి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాటికి అయ్యే ఖర్చు ను ఇంధనం లో కలిపి చమురు సంస్థలు వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న నిర్వాహకులు మాత్రం వసతి కల్పించడం లేదు. సంస్థలు డీలర్లను వసతుల విషయంపై ప్రశ్నించిన దాఖలాలు లేవని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

తనిఖీలు చేయని అధికారులు

మండల పరిధిలో నాలుగు పెట్రోల్ బంకులు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహించి ఇంధన నాణ్యత, బంకుల్లో కల్పించే వసతులపై పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ అలాంటి జరగకపోవడం అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో చెల్లించిన డబ్బు లకు తగినవసతులు వాహనదారులు పొందలేకపోతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యం లేని పెట్రోల్ బంకు

ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి పెట్రోల్ బంకు లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఉచితంగా గాలి నింపే యంత్రాలు వాహనదారులకు అందించాల్సి ఉంటుంది. అలాంటివి పట్టించుకోకుండా మండల పరిధిలోని ఓ పెట్రోల్ బంకు లో తాగునీరు వసతి ఏర్పాటు చేయకుండా, మరుగుదొడ్లు నిర్మించకుండా, గాలి నింపే యంత్రం లేకుండా యజమాని బంకు నిర్వహించడం పై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కనిపించని ప్రథమ చికిత్స పెట్టెలు ...

బంకుల్లో ప్రథమ చికిత్స పెట్టెలను ఏర్పాటు చేసి వాహనదారులకు వినియోగం కోరకు అందుబాటులో ఉంచాలి. కానీ అవి ఎక్కడ కనిపించే దాఖలా లు లేవు, అలాగే ఫిర్యాదుల పెట్టెలు, పుస్తకాలు ఉండాలి, చమురు సంస్థలు, పౌరసరఫరాల శాఖ అధికారుల హెూదా, ఫోన్ నెంబర్లను ప్రదర్శించాలి. డీజిల్, పెట్రోల్ నాణ్యతను తెలుసుకునేందుకు పరీక్షా ఫిల్టర్ కాగితాలను, యజమాని స్టాక్ వివరాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలి.అవి ఏమి బంకుల్లో కనిపించడం లేదు. బంకులయాజమాన్యాలు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంభందిత శాఖ అధికారులు బంకుల్లో తనిఖీలు నిర్వహించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలి :
అర్షం రాంకీ, కెవి పిఎస్ మండల కార్యదర్శి

మండలంలోని ఆయా పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. టాయిలెట్స్, తాగునీరు, గాలి నింపే యంత్రాలు ,ప్రథమ చికిత్స పెట్టెలు వాహనదారులకు అందుబాటులో ఉండడం లేదు. వెంటనే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించాలి. ప్రభుత్వ నిబంధన కనుగుణంగా పర్యవేక్షించి వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

ఆర్ట్స్ కళాశాల అధ్యాపకునికి హెచ్‌డబ్ల్యూఓగా ఉద్యోగం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగంలో రోజువారి అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ మోటి రాజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి మోటే రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం చరిత్ర విభాగం పూర్వ ఆచార్యులు విజయబాబు, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ చందులాల్, డాక్టర్ నాగయ్య డాక్టర్ సంజీవ, డాక్టర్ లక్ష్మీనారాయణ కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది రాజును అభినందించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి నేతల పాలాభిషేకం











నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బీసీబిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీవిభాగం నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకుని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకుగాను ఎన్నో ఏళ్ల నుంచి బీసీలు కులగనన విషయంలో మదనపడుతున్న సమయంలో బీసీ బిల్లును ప్రవేశపెట్టినందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ లో ప్రత్యక్షమైన చొరవ చూపినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మంత్రులకు ఎమ్మెల్యేల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న కార్పొరేట్ పోతుల శ్రీమాన్, బీసీ సెల్ అధ్యక్షులు విక్రం జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, రణధీర్, భాస్కర్, వినయ్ కుమార్, ఎర్ర మహేందర్, కిరణ్, మేరీ, సుకన్య, తాళ్ల పెల్లి సుధాకర్, ఈర మహేందర్,గొర్రె మహేందర్ , జయరాం, సుజాత, సుగుణ, ఝాన్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దామెరలో...

దామెర : దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ సూచనల మేరకు దామెర మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పోన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దామెర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల సుధాకర్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వ ము కనీ విని ఎరుగని రీతిలో 6000 కోట్ల రూపాయలతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం కింద 5లక్షల యువతి యువకులకు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి ఆర్థిక సహకారం అందించడానికి ఈ పథకం క్రింద ప్రతి లబ్ధిదారునికి నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం అందించడం జరుగుచున్నది అన్నారు. తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులంతా కూడా రేవంత్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలే పాక శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ దామెర శంకర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశయ్య, దురిశెట్టి బిక్షపతి, కిన్నెర కోటి, రాస మల్ల కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

పరకాలలో...

పరకాల : కాంగ్రెస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది.బుధవారంపరకాల నియోజకవర్గ కేంద్రం బస్టాండ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది.స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకష్ణ, ఏకుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మల్లక్కపేట అంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ అంబీరు మహెందర్, ఎఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ శాసనసభలో బిల్లు పాసైన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, పద్మశ్రీ మందకష్ణ మాదిగ చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్‌మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బొచ్చు చిన్ని కష్ణ మాదిగ, స్వేరో బొచ్చు అభినవ్ మాదిగ, విద్యా సంఘం నాయకుడు పెండల మహేందర్ మాదిగ, సిల్వర్ కోటి మాదిగ, శనగరపు బచ్చన్ మాదిగ, శనిగరపు శ్రీధర్ మాదిగ, పెండల రవీందర్ మాదిగ ,ఏకు రమేష్ మాదిగ, మచ్చ సురేష్ మాదిగ, కోకిల రమేష్ మాదిగ ,కొయ్యడ అఖిల్ మాదిగ, బొట్ల యాకూబ్ మాదిగ, బొట్ల జాను మాదిగ, కోయిల రాకేష్ మాదిగ ,కోయిల కిరణ్ మాదిగ, చింటూ మాదిగ, రమేష్ రాకేష్ మాదిగలు డప్పు కళాకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో...

కమలాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సి రిజర్వేషన్ బిల్లును, బీసీ బిల్లును ఆమోదింప చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష%శీ% వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ప్రణబ్ బాబు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు, స్థానిక సంస్థలలో 42% బీసీల బిల్లు ను ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తూ ఈ రెండు బిల్లులను శాసనసభలో ఆమోదం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ ఘనత దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ ఏబిసిడి వర్గీకరణ జరగాలని పోరాటాలు జరుగుతున్న తరుణంలో సుప్రీంకోర్టు గత సంవత్సరంలో ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైన తీర్పు ఇవ్వడంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగ ఏబిసిడి వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో ఆమోదం తెలిపి వర్గీకరణ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వానికి దళిత జాతి ప్రజలు కతజ్ఞత కలిగి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ మౌట%శీ% కుమారస్వామి, ఎఎమ్‌సి డైరెక్టర్ శివగౌడ్, ఓబిసి కనుకరత్నం, పోడేటి బిక్షపతి, వంటల రాజిరెడ్డి, పరశురాములు, యూత్ నాయకులు పైసా శరత్, ఆడెపు శ్రీకాంత్, శనిగరపు రమేష్, పుల్ల శోభన్, సునీల్, ఓదేలు, శనిగరపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆత్మబంధువు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

బీసీ కుల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి అని వరంగల్ కుడా చైర్మన్ ఇనుకాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఇనుగాల ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలో రమేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇనగాల మాట్లాడుతూ పకడ్బందీగా కుల గణన పూర్తి చేసి, బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్దత కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బీసీ బిల్లు ఘనత కాంగ్రెస్ కే చెల్లుతుంది.. ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని కుడా చైర్మన్ ఇనగాల అన్నారు. పది సంవత్సరాలలో ఏనాడూ బీసీ బిల్లు ఊసే ఎత్తని కెసిఆర్ బీసీ బిల్లును కేంద్ర బిజెపి అడ్డుకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు. ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలను ఒకటిగా కాంగ్రెస్ సర్కార్ నెరవేరుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమలో ఏఎంసి మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కక్కెర్ల రాజు, మార్క రజనికర్, సొసైటీ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్, మాజీ వైస్ ఎంపీపీ బుద్ధం సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ సర్పంచ్ లు, కంచే రవికుమార్, పర్వతగిరి రాజు, పరకాల యూత్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, జిల్లా నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, పెద్దాపూర్ సొసైటీ ఉపాధ్యక్షులు అంబటి రాజస్వామి, ఎంకతాల రవీందర్, జయపాల్ రెడ్డి,రవి దేవరాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు కట్కురామయ్యపల్లి, మల్లికుదుర్లలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల, అనిల్ ల అధ్యక్షతన విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా ఆయా పాఠశాలల విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఏ అరుణ్ కుమార్, సంఘవి, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్ తదితర సిబ్బంది తోపాటు పాఠశాల, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు దాతల విరాళం

నవతెలంగాణ-వేలేరు



జెడ్పిహెచెస్ మల్లికుదుర్ల పాఠశాలకు అవసరమైన స్టాండ్ ఫ్యాన్స్ 10 వేల రూపాయల విలువగలవి బొజ్జ శివయ్య యాదవ్ జ్ఞాపకార్థం బొజ్జ సమ్మయ్య యాదవ్ బుదవారం వితరణ చేయడం జరిగింది. అలాగే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు పరీక్షలు రాయడానికి అవసరమైన ప్యాడ్లు, పెన్నులు పెన్సిల్, రబ్బర్లు, స్కేల్స్ తదితర పరీక్ష సామాగ్రి ని శ్రీమల్లికార్జున ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ / సీడ్స్ యజమానులు బొజ్జ రాజు యాదవ్, మల్లికార్జున యాదవ్ లు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు కె.జయసాగర్, ఉపాధ్యాయబృందం మాట్లాడుతూ దాతలైన బొజ్జ సమ్మయ్య యాదవ్, రాజు యాదవ్, మల్లికార్జున యాదవ్ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోదల రాజిరెడ్డి ఉపాధ్యాయ బందం, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యరంగానికి ప్రభుత్వం మొండి చేయి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివ ర్సిటీ మొదటి గేట్ ముందు పిడిఎస్ యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపెట్టినట్టు ఉందన్నారు కేవలం 7.57శాతం నిధులు కేటాయించడం అనేది విద్యారంగాన్ని నిర్లక్ష్యంచేయడమే అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతలో విద్యారంగం లేదు అని ఈ బడ్జెట్ చూస్తే అర్థమవుతుందన్నారు కొఠారి కమిషన్ చెప్పినట్లు రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయిస్తే తప్ప రాష్ట్రాలలో విద్యారంగం అభివద్ధి జరగదనే విషయాన్ని ప్రభుత్వాలు పెడచెదన పెట్టినట్టు ఈ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, జిల్లా నాయకులు ముషరాఫ్, ఆదిత్య, ఠాగూర్ యుగేందర్, రాజు,బబ్లు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎంఈవో

నవతెలంగాణ-దామెర



పదవ తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు దామెరమండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్‌కుమార్ అన్నారు దామెర మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కలిపి 16 పాఠశాలల్లో మొత్తం పదో తరగతి విద్యార్థులు 551 మంది చదువుతున్నారు, అందులో అబ్బాయిలు 450, అమ్మాయిలు 101 మంది విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి దామెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 223మందికి, ఆత్మకూరులో 319 మందికి పరీక్ష కేంద్రాలను కేటాయించడం జరిగింది. దామెర ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహణ కోసం 14 మంది ఇన్విజిలేటర్లను అలాగే సి ఎస్ గా విజయలక్ష్మి నీ డిపార్మెంటల్ ఆఫీసర్ గా శ్రీనివాస్ సిటింగ్ స్క్వాడ్ గా టీ రమేష్ జిల్లా అధికారులచే నియమించడం జరిగింది. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్ ను త్రాగునీటి కోసం కూల్ వాటర్ క్యాన్లను, తరగతి గదుల్లో లైటింగ్ కోసం ట్యూబ్ లైట్లు మరియు ఫ్యాన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందో బస్తు కోసం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ నియమించారు. అలాగే శాంతి భద్రతల కోసం స్థానిక మండల తాసిల్దార్ కి సమాచారం అందజేయ డం జరిగింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు ఆరోగ్యరీత్యా స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. పరీక్ష నిర్వహణ సమయంలో చుట్టుప్రక్కల జిరాక్స్ షాపులను మూసివేయాలని తెలియజేయడం జరిగింది పరీక్షలను విద్యార్థులందరూ స్వేచ్ఛాయిత వాతావరణంలో పరీక్షలు రాసేలాగా చూస్తున్నాము.

పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగుతున్నందున విద్యార్థులకు పరీక్ష పత్రాలపై ఇప్పటికే అవగాహన కల్పించాము. పరీక్షలు గతంలో లాగా మెయిన్ ఆన్సర్ షీట్ కు బదులుగా 24 పేజీలతో కూడిన ఒక బుక్ లేట్ ను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఇప్పటికే ఏర్పాటు చేశామని పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుంచి 12:30 వరకు జరుగుతాయి దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష హాల్ కు చేరుకునే లాగా చర్యలు చేపడుతున్నాం ఎక్కడైనా విద్యార్థులకు హాల్ టికెట్లు అందనట్లయితే ఆన్లైన్లో నుండి హాల్ టికెట్ ను తీసుకొని పరీక్షలకు హాజరు కావచ్చునని తెలియజేశాము.

నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో 66వ డివిజన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు యువజన జిల్లా కాంగ్రెస్ నాయకులు జట్టి యుగంధర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకం ద్వారా రూ.6వేల కోట్లను మంజూరు చేసి 5 లక్షల మంది యువకులైన లబ్ధిదారులకు ఒక్కో లబ్ధిదారునికి లక్ష నుండి రూ.3 లక్షల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు బ్యాంకు ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను అందించి స్వయం ఉపాధి రంగంలో వారి సొంత కాళ్లపై నిలబడే విధంగా తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తంచేస్తున్నాం.ఈ కార్యక్రమం లో మహేందర్ రెడ్డి, తంగళ్ళపల్లి తిరుపతి, వీర సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.